## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:364 | శనివారం సెప్టెంబర్ 12,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కొల్హాపూర్ వెళ్లినా 'మాధురి' బాధ్యత కొనసాగుతుంది: వంతారా



మిగతాది 2లో

జామ్‌నగర్: కొల్హాపూర్‌లో అందరూ 'మహాదేవి'గా పిలుచుకునే మాధురి అనే ఏనుగు పట్ల తమ బాధ్యత మున్ముందు కొనసాగుతుందని వంతారా సంరక్షణ కేంద్రం స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఆదేశాల మేరకు మాధురి తిరిగి కొల్హాపూర్‌కు వెళుతున్న నేపథ్యంలో ఓ ప్రకటన విడుదల చేసింది.



## సీమాంతర ఉగ్రవాదంతో దశాబ్దాలుగా పోరాడుతూనే ఉన్నాం: మోదీ

- 9/11 దాడులకు 25 ఏళ్లు
- మృతులకు మోదీ నివాళి
- ఉగ్రవాదంపై భారత్ పోరాటం
- సీమాంతర ఉగ్రవాదమే ముప్పు
- ఉగ్రవాద రహిత భవిష్యత్తుకు పిలుపు
- 9/11లో దాదాపు 3,000 మంది మృతి

మిగతాది 2లో

## పుతిన్‌కు కానుకగా 'తిరుక్కురళ్'.. ఏమిటిది?

- మోదీ--పుతిన్ భేటీ
- పుతిన్‌కు 'తిరుక్కురళ్' కానుక
- రష్యన్ భాషలో తిరుక్కురళ్
- గ్రంథంలో 1330 ద్విపదలు
- నైతికత, పాలనపై బోధనలు
- 2,000--2,500 ఏళ్ల నాటి రచన



మిగతాది 2లో

# విద్యకే తొలి ప్రాధాన్యం..

## చదువుతోనే తలరాత మారుతది: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: విద్యాశాఖకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యతో పాటు నైపుణ్య శిక్షణకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. విద్య ఒక్కటే మన తలరాతను మార్చగలదని, భవిష్యత్‌లో వెలుగులు తీసుకొచ్చేది విద్యేనని అన్నారు.నెహ్రూ వేసిన పునాదులపైనే ప్రస్తుతం విద్యాసంస్థలు నడుస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రతి గూడెంలో సింగిల్ టీచర్ స్కూల్ ఏర్పడిన పరిస్థితి ఉందని సీఎం అన్నారు. ప్రతి మూడు కిలోమీటర్ల పరిధిలో ప్రాథమిక పాఠశాల ఉండేలా విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.విద్యతో పాటు విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించడంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. పేజ 2లో ▶

## 22ఏ పొరపాటు కాదు..

### దురుద్దేశంతో చేసిన దుర్మార్గం: హరీశ్‌రావు



మిగతాది 2లో

- 22ఏపై హరీశ్‌రావు ఆగ్రహం
- దురుద్దేశంతోనే 22ఏ: ఆరోపణ
- భూములు నిషేధ జాబితాలోకి
- ప్రజల ఆస్తులు తొలగించాలి
- పొంగులేటి రాజీనామా చేయాలి
- జ్యుడీషియల్ విచారణకు డిమాండ్
- 22ఏ తొలగించే వరకు పోరాటం

## వేడినీళ్ల బకెట్లో కూర్చున్న చిన్నారి మృతి

అభం శుభం తెలియని ఓ చిన్నారి వేడినీళ్ల బకెట్లో కూర్చొని తీవ్రగాయాలపాలైంది.



02

## హైదరాబాద్‌లో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఐటీ సంస్థల ఆసక్తి:



హైదరాబాద్: నగరంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఐటీ సంస్థల ఆసక్తి చూపుతున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఐదో రోజు ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు."టైర్-2 సిటీల్లోని ఐటీ టవర్లలో సంస్థల ఏర్పాటుకు ముందుకు రావట్లేదు. జిల్లాలోని ఐటీ టవర్ల సమీపంలో మౌలిక వసతులపై ఆలోచిస్తున్నారు. ఈ ఏడాదిలో 65 జీసీసీలు మిగతాది 2లో

## వాట్సప్ మెసేజ్‌లపై ఉన్న శ్రద్ధ.. దస్త్రాలు చూడటంపై లేదా?: చంద్రబాబు



- అధికారులపై చంద్రబాబు ఆగ్రహం
- వాట్సప్‌పై శ్రద్ధ.. ఫైళ్లపై లేదా?
- ఫైళ్ల జాప్యంపై సీఎం సీరియస్
- పెండింగ్ దస్త్రాలపై వివరణ కోరాలి
- 360° పనితీరు సమీక్ష: హెచ్చరిక
- నిర్ణయాల్లో వేగం పెంచాలని సూచన

మిగతాది 2లో

## ఆర్మీ ఆయుధాలను గుంత తీసి పాతిపెట్టిన హవల్దార్..

### వివరాలు వెల్లడించిన డీజీపీ


హైదరాబాద్: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు.
"ఆగస్టు 31న మద్రాస్ రెజిమెంట్‌లోని బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో ఆయుధాల చోరీ జరిగింది. పిస్టల్స్, మ్యాగజైన్లు, బుల్లెట్స్, బైనాక్యులర్ చోరీ చేశారు. 02





## మత్స్యకారులకు చిక్కిన భారీ పండుగప్ప..!

2లో

జనసముద్రం

శనివారం సెప్టెంబర్ 12,2026

# సంపాదకీయం

## ఎవరి కోసం ఈ బ్యాంకింగ్ సంస్కరణలు?

మన దేశ ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థలో పెనుమార్పులు జరగబోతున్న సంకేతాలు, ప్రకటనలు అనేకం చూస్తున్నాం. ప్రభుత్వ బ్యాంకుల సేవల మీద ఆధారపడ్డ విస్తృత ప్రజానీకం, మధ్యతరగతి మేధావివర్గం, ప్రజాస్వామ్యవాదులు, చిన్న--మధ్యతరహా పరిశ్రమల అధిపతులు మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకోవాలి, స్పందించాలి. ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఉన్న పొదుపు ప్రజలది. బ్యాంకుల మూలధనం (కాపిటల్) ప్రజలు కట్టిన పన్నుల ఆదాయం నుంచి సమకూర్చినది. లక్షల కోట్ల రూపాయల లాభాలు ఉద్యోగుల శ్రమశక్తితో సంపాదించినవి. భారత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటిస్తున్న 'వికసిత్ భారత్--2047' సాధనలో బ్యాంకుల పాత్ర ఎలా ఉండాలో అధ్యయనం చేయడం కోసం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2026--27 బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. తదనుగుణంగా, ఆగస్టు 17, 18 తేదీల్లో ఆర్థికమంత్రిత్వ శాఖ నిర్వహించిన ప్రభుత్వరంగ బ్యాంకుల శిఖరాగ్ర సమావేశం ఆ ఉన్నతస్థాయి కమిటీకి నివేదించాల్సిన ప్రతిపాదనల మీద చర్చించింది. దీనికితోడు ప్రధానమంత్రి తన స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో ప్రపంచస్థాయి ఐదు పెద్ద బ్యాంకులలో కనీసం ఒక భారతీయ బ్యాంకు ఉండాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవన్నీ బ్యాంకింగ్ రంగంలో పెనుమార్పులకు సంకేతం. అద్భుతమైన ఈ నినాదాల వెనుక దాగి ఉన్న నిజాలేమిటి?

ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఉన్న పొదుపు (డిపాజిట్లు)లో 60శాతం పైగా సొమ్ము సామాన్యులు, ఉద్యోగులు తమ భవిష్యత్తు కోసం, పిల్లల చదువులు, పెళ్లిళ్లకోసం దాచుకున్నదే. ఈ కష్టార్జితాన్ని సేవింగ్స్ ఖాతాలో పెట్టుకుంటే బ్యాంకులు చెల్లించే వడ్డీ 2.5 శాతం నుంచి 2.7శాతం. అదే ఫిక్స్‌డ్ డిపాజిట్ అయితే 6.5శాతం. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ సంవత్సరం ద్రవ్యోల్బణం 6శాతానికి చేరువలో ఉంది. అంటే ప్రతి ఏటా సామాన్యుడు దాచుకున్న పొదుపు విలువ తగ్గుతోంది తప్ప, రూపాయి విలువకు రక్షణ లేదు.

బ్యాంకు రుణాల విషయంలో కూడా ప్రజలు ఆర్థికదోపిడీకి గురవుతున్నారు. సంస్కరణల పేరుతో బ్యాంక్ విధానాలలో వచ్చిన మార్పులే దీనికి కారణం. బ్యాంకులు మొత్తం ఇచ్చే రుణాలలో 40శాతం ప్రాధాన్యతా రంగాలైన వ్యవసాయం, చేతి వృత్తులు, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ఇవ్వాలి. ఈ రుణాలు ఇవ్వని బ్యాంకుల మీద ఒకప్పుడు పెనాల్టీలు వేసేది రిజర్వ్ బ్యాంక్. కానీ బ్యాంకింగ్ సంస్కరణల అమలుతో మైక్రోఫైనాన్స్ కంపెనీలకు, నాన్--బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలకు (ఎన్‌బీఎఫ్‌సీ) ఇచ్చిన రుణాలనే ప్రాధాన్యతా రంగాలకు ఇచ్చినట్టుగా పరిగణించడం మొదలయ్యింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు రైతులు, సామాన్యులకు ఇవ్వవలసిన రూ.14 లక్షల కోట్ల సొమ్మును ఎన్‌బీఎఫ్‌సీలకు ఇచ్చాయి. ఇదే సొమ్మును మైక్రోఫైనాన్స్ కంపెనీలు, ఎన్‌బీఎఫ్‌సీలు సామాన్య ప్రజలకు అప్పుగా ఇచ్చి, 20--30శాతం వడ్డీ వసూలు చేస్తూ వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తున్నాయి. ఆ రుణభారం, అప్పుల ఊబి నుంచి బయటపడలేక అనేక కుటుంబాలు బలవన్మరణానికి పాల్పడుతున్న వార్తలు నిత్యం చూస్తూనే ఉన్నాం. బ్యాంకులే నేరుగా అప్పులివ్వొచ్చుగా... మధ్యలో ఈ మధ్యవర్తులెందుకు? వైపరీత్యం ఏమిటంటే బ్యాంకులలో తన పొదుపు సొమ్ము దాచుకునే సామాన్యుడు ఒకవైపు దోపిడీకి గురవుతున్న రుణదాత. రెండోవైపు ఎన్‌బీఎఫ్‌సీల వద్ద అధిక వడ్డీ దోపిడీకి గురయ్యే రుణగ్రహీత. ఈ దోపిడీలను కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఎందుకు అనుమతిస్తున్నాయి? దీనికితోడు, గత ఐదేళ్ల కాలంలో ఖాతాలో మినిమం బ్యాలెన్స్ లేదనో, తగిన బ్యాలెన్స్ లేకుండా చెక్కులు ఇచ్చారనో, ఇంకా అనేక కారణాలతో

# విద్యకే తొలి ప్రాధాన్యం..

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ విద్యావిధానం ప్రస్తుతం మనకు అందుబాటులోకి వచ్చిందని, ప్రపంచంతో పోటీ పడే పరిస్థితిలో మనం ఉన్నామని సీఎం పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన విధానాలను ప్రభుత్వం అనుసరిస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. పేదలు, దళిత వర్గాలు నేడు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి చదువే ప్రధాన కారణమన్నారు. కొన్ని సామాజిక వర్గాలు గతంలో గొర్రెలు, మేకల పెంపకం వంటి సంప్రదాయ వృత్తులకే పరిమితమై చదువులకు దూరమయ్యాయని సీఎం వ్యాఖ్యానించారు. ఆస్తులు ఉన్నప్పటికీ చదువుకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో కొన్ని వర్గాలు వెనుకబడ్డాయని చెప్పారు.చదువు ఒక్కటే మన తలరాతను మారుస్తుంది అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

దేశానికి ఆదర్శంగా విద్యా విధానం

తెలంగాణలో అత్యుత్తమ విద్యా విధానాన్ని తీసుకొచ్చి దేశానికి ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని సీఎం తెలిపారు. ఇందుకోసం అన్ని వర్గాల నుంచి సూచనలు తీసుకుంటామని చెప్పారు. విద్యారంగంలో ఆధునిక విధానాలను తీసుకురావడానికి విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి కమిషన్ సభ్యులు అందించే విలువైన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు.

విద్యాశాఖకు ప్రభుత్వం క్రమంగా బడ్జెట్ కేటాయింపులు పెంచుతోందని సీఎం వివరించారు. 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు 6.53 శాతం కేటాయించామని తెలిపారు. 2024-25లో విద్యపై 7 శాతానికి పైగా ఖర్చు చేశామని చెప్పారు. 2025-26లో విద్యపై 8 శాతానికి పైగా ఖర్చు చేశామని వెల్లడించారు. 2025-26లో విద్యకు రూ.23,729 కోట్లు కేటాయించామని తెలిపారు. 2026-27లో విద్యాశాఖకు రూ.27,663 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.భవిష్యత్‌లో రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు 15 శాతం నిధులు కేటాయించాలన్నది తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.గత మూడేళ్లలో విద్యాశాఖ కోసం రూ.7,554 కోట్లు అదనంగా ఖర్చు చేశామని సీఎం తెలిపారు. 2023-24లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యకు రూ.18,955 కోట్లు కేటాయించిందని, తమ ప్రభుత్వం 2025-26లో రూ.23,729 కోట్లు, 2026-27లో రూ.27,663 కోట్లు కేటాయించిందని వివరించారు.

### విద్యాశాఖపై నాకున్న ఆసక్తితోనే నా దగ్గర

విద్యాశాఖపై తాను సమీక్ష నిర్వహిస్తే 'విద్యాశాఖ మంత్రి సమీక్ష' అని కాకుండా 'సీఎం సమీక్ష' అని అంటున్నారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేరని కొందరు విమర్శిస్తున్నారని, అయితే అంతకుమించి తానే విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖపై తనకున్న ఆసక్తి కారణంగానే ఆ శాఖను తన వద్ద ఉంచుకున్నానని తెలిపారు.పేదలకు మేలు జరగాలనే ఉద్దేశంతోనే విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నానని సీఎం స్పష్టం చేశారు.

### రాష్ట్రంలో 24,966 ప్రభుత్వ పాఠశాలలు

రాష్ట్రంలో మొత్తం 24,966 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 19,79,614 మంది విద్యార్థులు, 1,24,456 మంది ఉపాధ్యాయులు ఉన్నారని వివరించారు.

## వేడినీళ్ల బకెట్లో కూర్చున్న చిన్నారి మృతి

మొదటిపేజీ తరువాయి

కాటేదాన్: అభం శుభం తెలియని ఓ చిన్నారి వేడినీళ్ల బకెట్లో కూర్చొని తీవ్రగాయాలపాలైంది. కొద్దిసేపటికే చికిత్స పొందుతూ మృతిచెందింది. మైలార్‌దేవుపల్లి పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన రాములుకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఏడాది క్రితం ఈ కుటుంబం మైలార్‌దేవుపల్లి ప్రగతికాలనీకి వలస వచ్చి.. అద్దె ఇంట్లో ఉంటోంది. రాములు వ్యాను డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి పదిన్నరకు ఇంటికి వచ్చాడు. పరిశ్రమలో కార్మికురాలిగా పనిచేస్తున్న తల్లి కూడా విధుల నుంచి అప్పుడే వచ్చింది. ఇద్దరూ స్నానం చేయాలని వేడి నీళ్ల కోసం బకెట్‌లో కరెంటు హీటర్ పెట్టారు. నీళ్లు వేడెక్కి ఉన్నాయి. వంట పనుల్లో తల్లిదండ్రులు మునిగిపోయారు. అదే సమయంలో చిన్న కుమార్తె మానస(4) ఆడుకుంటూ ఆ బకెట్‌లో కూర్చుండిపోయింది. కేకలు పెట్టడంతో తండ్రి వచ్చాడు. అప్పటికే బాలికకు తీవ్రగాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతిచెందింది.

## వాట్సప్ మెసేజ్‌లపై ఉన్న శ్రద్ధ.. దస్త్రాలు చూడటంపై లేదా?: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: వాట్సప్ మెసేజ్‌లపై చూపిస్తున్న శ్రద్ధ శాఖాపరమైన దస్త్రాల క్లియరెన్స్‌పై ఎందుకు ఉండటం లేదంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్లు లేకుండా కొన్ని గంటలు కూడా ఉండలేకపోతున్నారా అని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ల సదస్సుకు గైర్హాజరు కావడానికి ఎంత ధైర్యం అని మండిపడ్డారు. మంత్రులు, సెక్రటరీలు, హెచ్‌ఓడీలు, జిల్లా కలెక్టర్ల స్థాయిలో ఫైళ్లు క్లియర్ కావడానికి పడుతున్న సమయాన్ని సీఎం స్వయంగా వెల్లడిస్తూ.. నిర్ణయాల్లో జాప్యాన్ని ఏమాత్రం సహించబోనని స్పష్టం చేశారు.

హెచ్‌ఓడీల వద్ద దస్త్రాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయని నిలదీసిన సీఎం.. ఫైళ్లు పెండింగ్‌లో పెట్టే అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అధికారుల పనితీరుపై 360 డిగ్రీల ఒపీనియన్లు తీసుకుంటానని హెచ్చరించారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, పయ్యావుల కేశవ్ వద్ద దస్త్రాల క్లియరెన్స్‌కు ఎక్కువ సమయం పడుతోందని సీఎం ప్రస్తావించారు. తాను కూడా కొన్ని ఫైల్స్ క్లియర్ చేయడానికి నాలుగు రోజులు తీసుకుంటున్నానని చెప్పిన చంద్రబాబు.. హోంమంత్రి సహా ప్రతి ఒక్కరూ నిర్ణయాల వేగాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వంలో ఫైల్ కదలికకు పట్టే ప్రతి రోజు పాలనపై ప్రభావం చూపుతుందని, అధికారులు వేగంగా స్పందించి ప్రజలకు, ప్రభుత్వానికి ఫలితాలు అందించేలా పనిచేయాలని స్పష్టం చేశారు.

## మత్స్యకారులకు చిక్కిన భారీ పండుగప్ప..!

మొదటిపేజీ తరువాయి

యానాం: తూర్పుగోదావరి జిల్లా యానాం గౌతమీ గోదావరిలో శుక్రవారం 20 కేజీల భారీ పండుగప్ప చేప మత్స్యకారుల వలకు చిక్కింది. యానాం రేవులో వేలంపాటలో ధర రు.15వేలకు మత్స్యకార మహిళ కోలాటి దేవి దక్కించుకున్నారు. ఎంతో రుచికరంగా ఉండే పండుగప్ప చేపను యానాం సమీపంలోని కోలంక గ్రామానికి చెందిన వత్సవాయి సత్యనారాయణ వర్మ కొనుగోలు చేశారు.

## ఆర్మీ ఆయుధాలను గుంత తీసి పాతిపెట్టిన హవల్దార్..

మొదటిపేజీ తరువాయి

బ్రిగేడియర్ ఫిర్యాదు మేరకు బొల్లారం పీఎస్‌లో కేసు నమోదు చేశాం. 12 ఆయుధాలు, బుల్లెట్లు, బైనాక్యులర్‌ను చోరీ చేశారు. బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి ఎవరెవరికి అనుమతి ఉందని విచారించాం. ఆర్మ్స్ కోట్ ఇన్‌ఛార్జ్ వినోద్‌కుమార్‌తో పాటు అమ్యునేషన్స్ కోర్టు (ఆయుధాగారం) ఇన్‌ఛార్జ్ బల్లి మధులను అనుమానితులుగా విచారించాం. ఎలాంటి ఆధారాలు దొరకలేదు. అనంతరం హవల్దార్లుగా పనిచేసిన ప్రకాశం జిల్లాకు చెందిన టీపీఎస్ రావు, నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మల్లేశ్ అలియాస్ రాజును విచారించాం. మా దగ్గర ఉన్న ఆధారాలతో మల్లేశ్ కదలికల గురించి ప్రశ్నించాం. కదలికల గురించి వాస్తవాలు చెప్పకుండా అతడు దాచిపెట్టాడు. తొలుత విచారణ కోసం మేం పిలిస్తే రాలేదు. ఫోన్ కాల్ లిస్ట్, వాట్సప్ చాటింగ్‌లు డిలీట్ అయ్యాయి. ఆ తర్వాత మల్లేశ్‌ను ప్రశ్నిస్తున్నప్పుడు ఆయన ముఖంలో చెమటలు పట్టి భయం కనిపించింది. కేసు తీవ్రతను ఆయన భార్యకు వివరించాం. ఆమె గట్టిగా ప్రశ్నించడంతో మల్లేశ్ నిజం అంగీకరించాడు. చోరీ చేసిన ఆయుధాలను నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని స్వగ్రామానికి తీసుకెళ్లి గుంతతీసి పాతిపెట్టాడు. వాటిని స్వాధీనం చేసుకున్నాం" అని డీజీపీ వివరించారు.

## హైదరాబాద్‌లో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఐటీ సంస్థల ఆసక్తి:

మొదటిపేజీ తరువాయి

85 శాతం రెంటల్ స్పేసెస్ జీసీసీలతో నిండిపోయింది. జీసీసీల రాకతో రెండేళ్లలో లక్ష కొత్త ఉద్యోగాలు రానున్నాయి. కొత్త జీసీసీ పాలసీ తీసుకురావడానికి కృషి చేస్తున్నాం. డేటా సెంటర్ల ఏర్పాటుకు రూ.70వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. డేటా సెంటర్ల ఏర్పాటుతో ఎన్ని లాభాలున్నాయో.. అన్ని అనర్థాలు కూడా ఉన్నాయి. ఏఐ వచ్చిన తర్వాత ఉపాధి కల్పన తక్కువగా ఉంది" అని శ్రీధర్‌బాబు వివరించారు.

## మొగల్తూరు మండలంలో పోలింగ్ కేంద్రాలు తనిఖీలు

**మొగల్తూరు సెప్టెంబరు 11 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాటు చేసే 75 పోలింగ్ కేంద్రాలను శుక్రవారం మండల స్థాయి అధికారుల బృందం సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మొగల్తూరు స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి, ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ ఎన్.ఎస్. హెచ్. శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు మొగల్తూరు మండలంలో ఒకేరోజు 75 పోలింగ్ కేంద్రాలను పరిశీలించగా వాటిలో కొత్తట, పాతపాడు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలు సక్రమంగా ఓటర్లకు అణువుగా లేనట్లుగా గుర్తించినట్లు తెలిపారు. వాటిపై ఆయా గ్రామాలలో రాజకీయ పార్టీ నాయకులు సలహా మేరకు త్వరలో ఒక నిర్ణయం తీసుకోనన్నట్లు వారు తెలిపారు. మొగల్తూరు మండలం 17 గ్రామాలలో మొత్తం 59,992 ఓటర్లకు 75 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వారు తెలిపారు. వారి వెంట ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో బొండాడ పరమానందరావు ఉన్నారు.

### ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా యనమల్ల నవీన్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11: డిండి :-**



అఖిల భారత యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు యాదగిరిగుట్టలో జరిగిన ప్రతినిధుల మహాసభలో అఖిల భారత యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం తవక్లాపూర్ గ్రామానికి చెందిన యనమల్ల నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎన్నికకు సహకరించిన అందరికీ,రాష్ట్ర కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంలో గ్రామస్తులు,పార్టీ శ్రేణులు,శ్రేయోభిలాషులు, మిత్రులు,నవీన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## పుతిన్‌కు కానుకగా 'తిరుక్కురళ్'.. ఏమిటిది?

మొదటిపేజీ తరువాయి

బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు విచ్చేసిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. భారత్ మండపానికి చేరుకున్న పుతిన్‌కు స్వాగతం పలికిన మోదీ.. ఓ పుస్తకాన్ని కానుకగా అందించారు. అదే ప్రముఖ కవి తిరువళ్లూర్ రచనా గ్రంథం తిరుక్కురళ్ . రష్యన్ భాషలోకి అనువదించిన ప్రతిని పుతిన్‌కు మోదీ అందజేశారు.

### ఏమిటీ తిరుక్కురళ్..?

ప్రాచీన తమిళ సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధి చెందిన రచనలలో తిరుక్కురళ్ ఒకటి. ఇందులో నైతికత, ప్రేమ, మంచితనం, సుపరిపాలన, సంపద, మనిషి ప్రవర్తన వంటి అనేక రకాల అంశాలతో కూడిన 1330 ద్విపదలు ఉన్నాయి. దీనిని మొత్తం 133 అధ్యాయాలుగా విభజించగా.. ఒక్కోదాంట్లో పది ద్విపదలు ఉన్నాయి. ఓ వ్యక్తి ప్రవర్తన ఎలా ఉండాలి? ఇతరులతో ఎలా వ్యవహరించాలి? అనే విషయాలు మొదలుకొని.. జీవితం, మరణం, వాటిమధ్య ఇమిడి ఉన్న అనేక విషయాలను ఇందులో ప్రస్తావించారు. మొత్తంగా మానవ అస్తిత్వానికి సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తుతూ నీతి వాక్యాలు రాశారు. కేవలం ఇవే కాకుండా పాలకులు, న్యాయం, వ్యవసాయం, పన్నులు, ప్రభుత్వాల గురించి పేర్కొన్నారు. దాదాపు 2వేల నుంచి రెండున్నర వేల సంవత్సరాల క్రితం తిరువళ్లూర్ రాసినట్లుగా భావించే ఈ అమూల్య గ్రంథాన్ని అర్థవంతమైన, నైతిక జీవితాన్ని గడపడానికి ఓ మార్గదర్శిగా అభివర్ణిస్తుంటారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ ప్రచురించిన ఈ రష్యన్ అనువాద గ్రంథాన్నే పుతిన్‌కు మోదీ అందించడం విశేషం.ం

## సీమాంతర ఉగ్రవాదంతో దశాబ్దాలుగా పోరాడుతూనే ఉన్నాం: మోదీ

మొదటిపేజీ తరువాయి

అమెరికాలో 9/11 దాడులు జరిగి పాతికేళ్లు అయిన నేపథ్యంలో మృతులకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. ఉగ్రవాదం వల్ల ప్రపంచవ్యాప్తంగా లెక్కలేనన్ని మరణాలు చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీమాంతర ఉగ్రవాదంతో భారత్ దశాబ్దాలుగా పోరాడుతూనే ఉందన్నారు.

'ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం లెక్కలేనన్ని ప్రాణాలను బలిగొంది. సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ అనేక దశాబ్దాలుగా పోరాటం చేస్తోంది. ఉగ్రవాద ముప్పు అనేక రకాలుగా మారుతోంది. ఆ మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్తంగా జరుగుతోన్న అన్ని ప్రయత్నాలకు భారత్ నిరంతరం మద్దతిస్తోంది' అని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. 2014లో న్యూయార్క్‌లోని 9/11 మెమోరియల్ మ్యూజియాన్ని సందర్శించినప్పటి దృశ్యాలను కూడా ప్రధాని పంచుకున్నారు.

'ఇక మొదలెడదాం..': 9/11 హైజాకర్లకు ఎదురుతిరిగి.. 'వాషింగ్టన్'ను రక్షించి..!

'సెప్టెంబర్ 11. ఈ విషాదకరమైన రోజున.. అమెరికా సహా 90కి పైగా దేశాలకు చెందిన దాదాపు 3,000 మంది బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. ఈ దాడుల వల్ల ప్రభావితమైన వారందరికీ ఐక్యరాజ్యసమితి సంఘీభావంగా నిలుస్తోంది. బాధితులకు నివాళులర్పించమే కాకుండా.. ఉగ్రవాద రహిత భవిష్యత్తును నిర్మించడానికి మనందరం కృషి చేద్దాం'

## కొల్హాపూర్ వెళ్లినా 'మాధురి' బాధ్యత కొనసాగుతుంది: వంతారా

మొదటిపేజీ తరువాయి

మాధురి వంతారా వీడినా దాని సంక్షేమ బాధ్యతను విస్మరించబోమని స్పష్టంచేసింది. కొల్హాపూర్‌లోని నందనీ గ్రామంలోని జైనమఠంలో దాదాపు 33 ఏళ్ల పాటు సేవలందించిన 'మాధురి'ని 2025 జులై 30న కోర్టు ఆదేశాల మేరకు జామ్‌నగర్‌లోని వంతారాకు తరలించారు. అయితే, భాగస్వామ్యపక్షాల వాదనలు విన్న ఉన్నత స్థాయి కమిటీ.. మాధురిని తిరిగి కొల్హాపూర్‌కు తరలించేందుకు అనుమతించింది. ఊరేగింపులకు లేదా మరే ఇతర ప్రయోజనాలకు ఏనుగును ఉపయోగించకూడదని స్పష్టంచేసింది. దానికి నిరంతర సంరక్షణ అందించాలని సూచించింది. ప్రతి 15 రోజులకోసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను తాము గౌరవిస్తామని వంతారా ఓ ప్రకటనలో స్పష్టంచేసింది.వంతారా సంరక్షణ కేంద్రంలో నిరంతర వైద్య సంరక్షణ వల్ల మాధురి ఆరోగ్యం మెరుగైందని, దీర్ఘకాలిక సమస్యలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయని వంతారా ఈ సందర్భంగా పేర్కొంది. ఇప్పటికీ వైద్య పర్యవేక్షణ అవసరమని అభిప్రాయపడింది. మాధురి కొల్హాపూర్‌కు తిరిగి వెళ్లినంత మాత్రాన వంతారా బాధ్యత ముగిసిపోదని తెలిపింది. దాని ఆరోగ్యం మెరుగుపడే వరకు వంతారాకు చెందిన పశువైద్యులు ప్రతి 15 రోజులకు ఒకసారి కొల్హాపూర్‌కు వెళ్లి మాధురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అధికారులకు నివేదికలు సమర్పిస్తారని స్పష్టం చేసింది. కోర్టు లేదా అధికారులు ఆదేశిస్తే కొల్హాపూర్‌లో మాధురి కోసం సదుపాయాల మెరుగుకూ తోడ్పాటు అందిస్తామని వంతారా తెలిపింది. మాధురి ఎక్కడ ఉన్నా దాని శ్రేయస్సే ప్రాధాన్యమని పునరుద్ఘాటించింది.

## 22ఏ పొరపాటు కాదు..

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: దశాబ్దాల క్రితం లేఅవుట్లయిన భూములు నిషేధ జాబితాలోకి వెళ్లాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. భూ భారతి పేరిట భూహారతికి పాల్పడుతున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు మాట్లాడారు.

"ఫోన్ చేస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని స్వయంగా కలిసినా ఫలితం లేదు. 22ఏ పొరపాటు కాదు.. దురుద్దేశంతో చేసిన దుర్మార్గం. కేసీఆర్ నాయకత్వంలో పోరాడి ప్రభుత్వం మెడలు వంచుతాం. తప్పు కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్‌పై నెపం నెడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి భూమే కేంద్రంగా పాలన చేస్తున్నారు. 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ భూములపై కన్నేశారు.

హైడ్రాకు బడాబాబులు కనిపించరు.. పేదలపైనే వారి ప్రతాపం. పొంగులేటికి నైతిక బాధ్యత ఉంటే వెంటనే పదవికి రాజీనామా చేయాలి. 22ఏ నుంచి సీఎం ఇల్లు తొలగించినప్పుడు సామాన్యులవి ఎందుకు తీయడం లేదు?అధికారులు తప్పు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు?వెంటనే 22ఏ జాబితా నుంచి ప్రజల ఆస్తుల్ని తొలగించాలి. 30 శాతం కమీషన్ వ్యవహారంపై జ్యుడీషియల్ విచారణ చేయాలి. సీఎం రేవంత్‌రెడ్డికి తెలిసే అంతా జరిగింది. దీనిలో మొదటి ముద్దాయి రేవంత్, రెండో ముద్దాయి పొంగులేటి. నిషేధిత జాబితా నుంచి ప్రజల ఆస్తులు తొలగించే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని హరీశ్‌రావు అన్నారు

# బోనకల్ మండల కేంద్రంలో సిపిఎం విస్తృతస్థాయి సమావేశం

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, శుక్రవారం, సెప్టెంబర్ 11:-**



మండల కేంద్రంలోని వి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు సిపిఎం మధిర డివిజన్ విస్తృతస్థాయి సమావేశం దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు హాజరై మాట్లాడుతూ... నవంబర్ 15వ తారీకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే ఆలిండియా కిసాన్ జాతీయ మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మధిర డివిజన్లోని ప్రతి గ్రామం నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ మహా సభలో జరిగిన మూడు సంవత్సరాల కాలంలో రైతు సమస్యలపై చేసిన పోరాటాలు, సాధించిన విజయాల గురించి చర్చిస్తారన్నారు. అలాగే రాబోయే మూడు సంవత్సరాల లో రైతుల సమస్యలపై మరియు రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాస్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య , మహిళా సంఘం మధిర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జోన్నలగడ్డ సునీత, పయ్యావుల ప్రభావతి, నవ తెలంగాణ ఖమ్మం జిల్లా మేనేజర్ ఎస్ డి జావీదు, జిల్లా సర్కులేషన్ ఇంచార్జ్ ఇరుగు వెంకటేశ్వర్లు, ముదిగొండ, చింతకాని, బోనకల్, మధిర అర్బన్, మధిర రూరల్, ఎర్రుపాలెం మండలాల సిపిఎం కార్యదర్శులు బట్టు పురుషోత్తం, ఉపేందర్, కిలారు సురేష్, పడకంటి మురళి,మంద సైజులు, మద్దాల ప్రభాకర్ మరియు డివిజన్, మండలాల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శి లు , ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై మండల బిజెపి నాయకుల ఆకస్మిక పరిశీలన

**వైద్య సేవలు, మందులు లభ్యత ,ల్యాబ్ సౌకర్యాలపై పరిశీలన**

**చింతపల్లి, సెప్టెంబర్ 11 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**



చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని భారతీయ జనతా పార్టీ మండల నాయకులు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, ల్యాబ్ సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ మాట్లాడుతూ వైద్యులు నిరంతరం రోగులకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. టీబీ రోగులకు అవసరమైన మందులు సకాలంలో అందించాలని, మూత్ర, రక్త పరీక్షలకు అవసరమైన ల్యాబ్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు చెనమోని రాములు మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామాలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే వ్యవసాయ పొలాల్లో పనిచేసే రైతులకు పాముకాటు ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కుకుడాపు రామకృష్ణ, శివర్ల రమేష్, సీనియర్ నాయకులు ధరణిపతి రమణారావు, గొడుగు శ్రీనివాస్, వనం శేషు, కట్ట సైదులు, తీదేడు ఉపసర్పంచ్ వెంకటయ్య, ఎంఎస్ సైదులు, జక్కుల రమేష్, బొడ్డు మహేష్, గుండ్లపల్లి లక్ష్మణ్, పాలకూర రాజు, గజ్జి అభినవ్, మొగిలమోని మల్లేష్, మొగిలమోని రవి, గడ్డి సైదులు, శివర్ల నగేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ నిరసన

**జన సముద్రం, చిన్న శంకరంపేట మండలం, సెప్టెంబర్ 11, మెదక్ జిల్లా**



శంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మోహన్ నాయక్ గారి ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

స్థలం: శంకరంపేట మండలం, మెదక్ జిల్లా
తేదీ: 11-09-2026

దళితులు కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వచ్చిన సందర్భంలో, దళితులు నడిచిన స్థలాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేశారనే ఆరోపణలు తీవ్ర ఆగ్రహానికి కారణమయ్యాయి. ఈ చర్య దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించేదిగా కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.

అలాగే గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మూడు ఎకరాల భూమి హామీ, దళిత బంధు, దళిత సీఎం హామీ, దళిత ప్రజాప్రతినిధులకు అధికార భాగస్వామ్యం, దళిత యువతకు రాజకీయ అవకాశాలు వంటి అంశాలపై కాంగ్రెస్ నాయకులు ప్రశ్నలు సంధించారు. దళిత స్పీకర్‌ను అవమానించారనే విమర్శలపై కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దళిత స్పీకర్‌కు వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు డా. మోహన్ నాయక్, మాజీ జడ్పీటీసీ రమణ, స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, పుల్లారావు, ప్రవీణ్, రవి, అశోక్ నాయక్, నవీన్, రమేష్, స్వామి నాయక్, రవీందర్, యాదగిరి, రాజశేఖర్రెడ్డి , రమేష్ గౌడ్, మల్లేష్ కడిగాళ్ల, శంబుని రాజ్ కుమార్, అక్బర్, సాయిలు, ఉదయ్ కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిష్కలంక యోధులు రావెళ్ల జానకీరామయ్య

**తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కుల రామారావు**

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, శుక్రవారం, సెప్టెంబర్ 11:**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తామ్రపత్ర గ్రహీత రావెళ్ల జానకీరామయ్య నిష్కలంక యోధులని తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం అధ్యక్షులు జక్కుల రామారావు కొనియాడారు. మండలంలోని చిరునోముల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా తొలి రోజు జానకీరామయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి వారోత్సవాలను సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కుల రామారావు మాట్లాడుతూ జానకీరామయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. ఆంధ్ర మహాసభను నిర్వహించడంతో పాటు రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. వత్సవాయి మండలంలోని వేములనర్వ క్యాంపును నిర్వహించడంలోనూ ఆయన ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. నాటి పోరాట యోధుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు ఆకెన పవన్, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, చిరునోముల సీపీఐ గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు, టీడీపీ నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ యువజన నాయకులు బిరెల్లి కార్తీక్, నారపోగు బాబురావు, బత్తినేని నాగేశ్వరరావు, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణలో అటవీ అధికారుల పాత్ర కీలకమైనది,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11, 2026:**





అడవులను రక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గాంధారి వనం ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి హాజరై అటవీ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం అటవీ ప్రాంతంపై పడుతుందని, ఈ క్రమంలో అడవులు, పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారులు విశిష్ట కృషి చేస్తారని తెలిపారు. ఆదివాసి గిరిజనుల హక్కులను కాపాడుతూనే అటవీ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అడవులను రక్షించడం ద్వారా భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం జరుగుతుందని, తద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అందించినట్లు అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా అటవీ అధికారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది సైతం రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జిల్లా కలెక్టర్ ధృవపత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి పోటీలకు మోరపల్లి విద్యార్థులు ఎంపిక

**(జన సముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా**



మోరపల్లి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోరపల్లిలో నిర్వహించిన వివిధ క్రీడా ఈవెంట్లలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (బా+బా) జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థుల్లో కోకోలో సాయి సమర్థ, కబడ్డీలో కొలిపాక మనోజ్ కుమార్, అండర్-17 విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో మేడవేణి రిషిందర్, అండర్-14 విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో శ్రీ సన్నిధి, 200 మీటర్ల పరుగు పందెంలో సాత్విక్ ఉన్నారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పీఈటీ సుప్రియ, సీనియర్ ఉపాధ్యాయులు ఏవీఎన్ రాజు, ప్రధానోపాధ్యాయులు బన్నా, గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, ఉప సర్పంచ్ గంగ రాజం అభినందించారు. విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# తాత మధుపై ఎస్సీ,అట్రాసిటీ చట్టం కింద కేసు పెట్టాలి

**దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదు సమానత్వ హక్కులను కాపాడాలి: ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ**

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 11 (జనసముద్రం):**




ఎమ్మెల్సీ తాత మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అడ్డూరి అనిల్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు కొయ్యడ రాజేందర్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎల్కతుర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు అన్నారు. ఎమ్మెల్సీ తాత మధు వెంటనే దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులపై వివక్షకు, అనుచిత వ్యాఖ్యలకు ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులను పరిరక్షించడంతో పాటు కుల వివక్షను నిర్మూలించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోగుల రమేష్ మాదిగ, జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు బొంకూరి వంశీ మాదిగ, మండల నాయకులు అడ్డూరి ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నమిండ్ల నరేష్ మాదిగ, ఎంఎస్పీ గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మంద అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీకి ముందే బీఆర్ఎస్వీ నేత అరెకంటి మురళి అరెస్ట్

**చింతపల్లి, సెప్టెంబర్ 11 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**




బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనకుండా అడ్డుకునే ఉద్దేశంతో బీఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షుడు అరెకంటి మురళిని చింతపల్లి పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెకంటి మురళి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులతో అణచివేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాలను పోలీసు నిర్బంధాలతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్న ఆయన, ఎన్ని అరెస్టులు, ఎన్ని నిర్బంధాలు చేసినా ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# స్పీకర్పై అనుచిత వ్యాఖ్యలు.. తాత మధు పై గంగారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

**మహబూబాబాద్ జిల్లా**

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం సెప్టెంబర్ 11.**



శాసనసభ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ నాయకుడు తాత మధుసూదన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గంగారం మండల కాంగ్రెస్ నాయకులు గంగారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ముడిగా వీరభద్ర పోతయ్య గారి ఆధ్వర్యంలో నాయకులు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు అందజేశారు. స్పీకర్ పదవి గౌరవాన్ని కించపరిచేలా శాసనసభ నిబంధనలకు విరుద్ధంగా తాత మధు వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి తాత మధు పై కేసు నమోదు చేస్తామని తెలిపారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ను దూషించడం ప్రజల్లో తప్పుడు ప్రచారం చేయడం శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినందుకు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇది వ్యక్తిగత దూషణ కాదు రాజ్యాంగ పదవినే అవమానించడం అని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

**తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు**

**చింతపల్లి, సెప్టెంబర్ 11 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**



సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యమైన రోజు అని, నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన ఈ చారిత్రక దినానికి ప్రభుత్వం తగిన గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ద్వారా భావితరాలకు తెలంగాణ చరిత్రను తెలియజేయడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు చెనమోని రాములు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాజకీయాలకు అతీతంగా ప్రజల పండుగగా గుర్తించి ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కుకుడపు రామకృష్ణ, శివర్ల రమేష్, సీనియర్ నాయకులు ధరణిపతి రమణారావు, వెంకటయ్య, కట్ట సైదులు, వనం శేషు, బొడ్డు మహేష్, గొడుగు శ్రీనివాస్, ఎంఎస్ సైదులు, గుండ్లపల్లి లక్ష్మణ్, జక్కుల రమేష్, పాలకూర రాజు, గజ్జి అభినవ్, మొగిలమోని మల్లేష్, మొగిలమోని రవి, శివర్ల నగేష్, కుందేళ్ల చెన్నయ్య, గడ్డి సైదులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మడగూడ విద్యార్థులు ఖో ఖో వాలీబాల్ పోటీలలో జిల్లాస్థాయికి ఎంపిక

**మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ ప్రతినిధి గంగారం మండలం సెప్టెంబర్ 11.**



ఈనెల 10 11 తేదీలలో గూడూరులో జరిగిన మూడు మండలాల స్థాయి జోనల్ పోటీలలో మడగూడ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు హై స్కూల్ అండర్ 17 లో ఖో ఖో విభాగంలో రెండవ బహుమతి అండర్ 14 ఖో ఖో విభాగంలో రెండవ బహుమతి వాలీబాల్ అండర్ 14 విభాగంలో రెండో బహుమతి సాధించడం జరిగింది. ఈ బహుమతులను జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈనెల 18వ తేదీన మహబూబాబాద్ లో జరిగే జిల్లాస్థాయికి ఎంపిక కావడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దనసరి రామ్మూర్తి పిడి నాగేశ్వరరావు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది.

# ఉపాధ్యాయుల కృషితోనే విద్యారంగంలో జిల్లా ముందంజ,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11, 2026:**




ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ లతో కలిసి హాజరై డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెరగడంలో ఉపాధ్యాయుల కృషి కీలకమని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులలో నమ్మకం పెంపొందించేందుకు ఉపాధ్యాయుల అంకితభావం ప్రధాన కారణమని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థుల నమోదును మరింత పెంచడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, బోధనలో నాణ్యతను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల లెర్నింగ్ ఔట్‌కమ్‌ను పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయ వృత్తిలో కీలకమైన బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ అదే లక్షణాలను విద్యార్థులలో పెంపొందించాలని, విభిన్న బోధనా పద్ధతులను అనుసరించాలని సూచించారు. సాంకేతికత ఆధారంగా ప్రతి ఒక్కరికీ నేర్చుకునే అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, వసతి తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అందించామని, ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాలను, సాంకేతికతను నేర్చుకుంటూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి విమర్శలు వచ్చినా వాటిని నిర్మాణాత్మకంగా స్వీకరించి విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడేలా పని చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యార్థుల నమోదు, ఉత్తీర్ణతలో ముందు వరుసలో ఉండటం ఉపాధ్యాయ వర్గానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనలో, పాఠశాలల అభివృద్ధిలో తమ వంతు పాత్ర, అనుభవాలను వివరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఎన్రోల్మెంట్ సాధించిన 20 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవార్డులు, ఎన్.ఎం.ఎం.ఎస్. ద్వారా అధిక సంఖ్యలో స్కాలర్‌షిప్‌లు సాధించిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎస్.ఎస్.సి. ఎన్రోల్మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
అనంతరం జిల్లా కలెక్టర్‌ను అధికారులు, ఉపాధ్యాయులు సన్మానించారు.
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ల ఎంపికలో పారదర్శకత




**--వెరిఫికేషన్ అధికారులకు శిక్షణ**
**-పాల్గొన్న జిల్లా ఉన్నత అధికారులు**

**జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 11: (కోహెడ ప్రసాదరావు)**

చేయూత నూతన పెన్షన్ల వెరిఫికేషన్‌పై జిల్లా వెరిఫికేషన్ అధికారులు పారదర్శకంగా ఎంపిక చేయాలని జిల్లా అధికారులు సూచించారు.
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఈ మేరకు శిక్షణ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) ఆధ్వర్యంలో చేయూత నూతన పెన్షన్ల క్రింద వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, తదితర పథకముల కింద ఇటీవల దరఖాస్తు చేసుకున్న వాటిని పారదర్శకంగా పరిశీలించి ఎంపిక చేసేందుకు గాను వెరిఫికేషన్ అధికారులకు ఎంపికలో నియమ నిబంధనలను వివరించారు.
ఈ కార్యక్రమంలో నూతన పెన్షన్ దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధారణ, అవసరమైన ధ్రువపత్రాల పరిశీలన, వెరిఫికేషన్ ప్రక్రియలో పాటించాల్సిన మార్గదర్శకాలు, సంబంధిత ఆన్‌లైన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా వెరిఫికేషన్ అధికారులకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ జెడ్పి సీఈవో, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, అడిషనల్ డి ఆర్ డి ఓసుధీర్, డి పి ఎం ( పెన్షన్స్) సరిత మేడమ్ పాల్గొని శిక్షణ, ఓరియంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.
నూతన పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా వెరిఫికేషన్ అధికారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు.
ఈ శిక్షణ, ఓరియంటేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# భూ రికార్డుల నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11, 2026:**



జిల్లాలో భూ రికార్డుల నవీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జి.పి.ఓ., ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్‌లతో నెన్నెల మండలంలోని చిన్న వెంకటాపూర్, పుప్పాలవానిపేట గ్రామాలలో భూ రికార్డుల నవీకరణకు సంబంధించి చేపడుతున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ల్యాండ్ రిజిస్టర్ పూర్తి చేయడం, కొరిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ, ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. భూ రికార్డుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, భూ రికార్డుల ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల విద్య, రక్షణకు సమిష్టి కృషి అవసరం

**ప్రభుత్వ శాఖలు -- సి బి ఓ లు -- సి ఆర్ వై ప్రతినిధుల స్టేక్‌హోల్డర్స్ కన్సల్టేషన్**

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, శుక్రవారం, సెప్టెంబర్ 11, 2026:-**



బాలల విద్య, రక్షణ, హక్కుల పరిరక్షణ మరియు సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వ శాఖలు, కమ్యూనిటీ ఆధారిత సంస్థలు ( సి బి ఓ లు), స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎం ఆర్ సి సెంటర్, బోనకల్ లో నిర్వహించిన స్టేక్‌హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశంలో ప్రతినిధులు పేర్కొన్నారు. 11.09.2026 న ఎం ఆర్ సి సెంటర్, బోనకల్‌లో బాలల విద్య మరియు రక్షణ అంశాలపై ప్రభుత్వ శాఖలు మరియు సి బి ఓ ల ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మణ్, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఐ సి డి ఎస్, సి డి పి ఓ షకీరా బేగం, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రమాదేవి, పోలీస్ కానిస్టేబుల్ ఆదిత్య పాల్గొని బాలల విద్య, ఆరోగ్యం, భద్రత మరియు రక్షణకు సంబంధించిన అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా బాలలు పాఠశాలల్లో నిరంతరం కొనసాగడం, బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, బాల కార్మికత్వం, బాల్యవివాహాల నివారణ, బాలలపై హింస మరియు దోపిడీని అరికట్టడం, బాలల ఆరోగ్యం మరియు పోషణ, బాలల హక్కులపై తల్లిదండ్రులు మరియు సమాజంలో అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే గ్రామస్థాయిలో బాలలకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లడం, అవసరమైన సందర్భాల్లో పిల్లలకు తక్షణ సహాయం మరియు రక్షణ అందించడం, పాఠశాలలు -- తల్లిదండ్రులు -- ప్రభుత్వ శాఖలు -- సమాజం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు. సి ఆర్ వై ( చైల్డ్ రైట్స్ అండ్ యు) ప్రతినిధులు విజయ్ కుమార్, సురేష్, అరుణ, నరసమ్మ, గురవమ్మ, రాణి, లాల్ బి, ఉష పాల్గొని బాలల హక్కుల పరిరక్షణ, విద్యా హక్కు, బాలల రక్షణ వ్యవస్థలను గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై తమ సూచనలు అందించారు. బాలల సమస్యల పరిష్కారంలో ఒక్క ప్రభుత్వ శాఖ మాత్రమే కాకుండా అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలు, సి బి ఓ లు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, తల్లిదండ్రులు మరియు సమాజం సమిష్టిగా పనిచేసినప్పుడే స్థిరమైన ఫలితాలు సాధ్యమవుతాయని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. ప్రతి బాలుడు బడిలో ఉండాలి -- ప్రతి బాలుడు సురక్షితంగా ఉండాలి -- ప్రతి బాలుడి హక్కులు పరిరక్షించబడాలి అనే లక్ష్యంతో భవిష్యత్తులో కూడా సమన్వయ కార్యక్రమాలను కొనసాగించాలని సమావేశంలో నిర్ణయించారు.

# దళితులపై టిఆర్ఎస్ వైఖరిని నిరసిస్తూ గంగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

**మహబూబాబాద్ జిల్లా**

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి గంగారం మండలం సెప్టెంబర్ 11.**




దళిత సమాజంపై టిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ గంగారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఇటీవల దళితులను కించపరిచేలా అవమానపరిచేలా జరుగుతున్న పరిణామాలకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతిని ఓర్వలేని పార్టీ టిఆర్ఎస్ పార్టీ దళిత స్పీకర్ను దళిత ప్రజా ప్రతినిధులను అవమానించడం టిఆర్ఎస్ నైజం అధికారంలో ఉన్న లేకున్నా దళితులపై అణచివేత ధోరణి మారలేదు రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని గౌరవించని పార్టీ టిఆర్ఎస్ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎవరినైనా కాంగ్రెస్ పార్టీ సహించదని దళితులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని స్పష్టం చేశారు. దళిత సమాజాన్ని అవమానపరిచేలా మాట్లాడిన నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ నిరసన ర్యాలీ గంగారం బస్టాండ్ నుండి ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ముడిగా వీరభద్ర పోతయ్య తో పాటు జిల్లా మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దళిత సంఘాల నాయకులు యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు యూరియా యాప్ లో దొరకడం లేదని అంతు లేకుండా డబ్బులు దోచుకుంటున్నా ఫర్టిలైజర్ షాప్ యజమానులు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11**




రాజన్న సిరిసిల్ల జిల్లాలో విచ్చలవిడిగా రైతులకు యూరియా అవసరమేనని ఫర్టిలైజర్ షాప్ ల వారు ప్రభుత్వం నిర్ణయించిన ధర 266 రూపాయలు కాగా బిల్లు ఇవ్వడం 266 రూపాయలు అధికంగా 60 రూపాయలు దోచుకుంటున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం మామిడిపల్లిలో శ్రీరామ ఆదర్శ పరస్పర రైతు సహకార సంఘం లో యూరియా కోసం ఆన్లైన్లో బుక్ చేయగా ఒక బస్తాకు 266 రూపాయలు ధర రాశి 320 రూపాయలు తీసుకోవడం జరిగింది ఇలా ఎందుకు తీసుకుంటున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా డిపిఓ గారిని వివరణ కోరగా మాకు ఏం తెలవదని సమాధానం ఇవ్వడం లేదు అలాగే కోనరావుపేట మండలం ఏ ఈ ఓ గారిని వివరణ కోరగా మాకు ఏం తెలవదని సమాధానం ఇవ్వలేకపోయారు ప్రభుత్వం నిర్ణయించిన ధర 260 రూపాయలు కాగా సహకార సంఘం వారు ఫర్టిలైజర్ షాప్ వారు అదనంగా 60 రూపాయలు వసూలు చేస్తున్నారు యూరియా దొరకడమే కష్టం అనుకోని రైతులు లబోదిబోమంటూ అప్పు తీసుకొని యూరియా కొనుగోలు చేయడం జరుగుతుంది రైతులకు మీడియా వారు వివరణ అడగగా సమాధానం ఇవ్వని రాజన్న సిరిసిల్ల జిల్లా డి పి ఓ అఫ్జల్ బేగం మరియు కోనరావుపేట మండలం ఏ ఈ ఓ దుర్గారాజు సమాధానం ఇవ్వకపోగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా ఫర్టిలైజర్ షాపులలో సహకార సంఘములలో అయినా కోపరేటివ్ సొసైటీ వారిపై కలెక్టర్ చర్య తీసుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల లో అన్ని మండలాలపై చర్యలు తీసుకొని రైతులకు సకాలంలో యూరియా రైతులకు అంద చేయాలని కోరుతున్నారు

# గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**డీజేలకు అనుమతి లేదు.. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి: నాంపల్లి ఎస్ఐ లింగారెడ్డి**

**జన సముద్రం న్యూస్ । నాంపల్లి । సెప్టెంబర్ 11:**



నాంపల్లి మండల ప్రజలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నాంపల్లి ఎస్ఐ లింగారెడ్డి సూచించారు. నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉత్సవాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ లింగారెడ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఉత్సవ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా ఇతరులను రెచ్చగొట్టినా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగించినా వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లింగారెడ్డి హెచ్చరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సోదరభావంతో ప్రశాంతంగా నిర్వహించాలని ఆయన కోరారు.

# సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేసిన వారికి జరిమానాలి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**

**-- టూ టౌన్ ఎస్సై శ్రీధర్ బాబు**



టూ టౌన్ సీఐ జి.ఆర్.కె. హనీష్ ఆదేశాలతో గుడివాడ పట్టణంలోని ఏజీకే స్కూల్స్ సెంటర్ వద్ద టూ టౌన్ ఎస్సై శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి జరిమానాలు విధించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదకరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీధర్ బాబు హెచ్చరించారు. రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఏఎస్సై, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డిండి మండల స్థాయి స్కూల్ గేమ్స్,క్రీడాకారుల ఎంపిక

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11: డిండి :-





నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల/ కళాశాలలో శుక్రవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహించారు.ఈ క్రీడలలో భాగంగా కబడ్డీ,కోకో,వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ విభాగాలలో అండర్ 14 అండర్ 17 గర్ల్స్ అండ్ బాయ్స్ క్రీడాకారుల ఎంపికను డిండి ఎంఈఓ నరసింహ,డిండి సర్పంచ్ రవి ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి,,జెడ్పి హై స్కూల్ హెచ్ఎం గీతాంజలి రెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారుల ఉద్దేశించి మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ,క్రీడలకు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.క్రీడల వల్ల క్రమశిక్షణ, దేహ దారుద్యము పెంపొందించుకోవచ్చని, చదువుతోపాటు,క్రీడల్లో విద్యార్థులు రాణించాలని అన్నారు.సర్పంచ్ రవి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు పట్ల శ్రద్ధ వహించి, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా రూపుదిద్దుకోవాలని ,జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యాన్ని ,క్రమశిక్షణను పెంపొందించుకోవచ్చని, తద్వారా మంచి క్రీడాకారులుగా రూపుదిద్దుకోవాలని అన్నారు. విద్యపై విద్యార్థులు శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిండి ఉపసర్పంచ్ కౌసర్ రషీద్, మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య, శ్రీను,ఇద్దయ్య, జ్యోతి ,శ్రీనివాస్ ,నవనీత, జ్యోతి ,ఎస్ఓ లక్ష్మి ,తదితరులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్కిల్ ఎడ్యుకేషన్ లో తూర్పు గంగవరం జడ్పీ పాఠశాల ప్రభంజనం.

తాళ్లూరు సెప్టెంబర్ 11 జనసముద్రం :



విద్యార్థులలో విద్యుత్ తో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా అమలు చేస్తున్న స్కిల్ ఎడ్యుకేషన్ లో తూర్పు గంగవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మార్చి నెలలో నిర్వహించిన ఒకేషనల్ విద్య పరీక్షలు ఫలితాలు మార్కుల మెమోలు విడుదల కాగా పాఠశాలకు చెందిన మొత్తం 43 ఇండియా విద్యార్థులు పరీక్షలకు హాజరై 43 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతను సాధించింది. స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల పైనే కాకుండా ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే వృత్తి నైపుణ్యాలు ప్రాక్టికల్ నాలెడ్జ్ పని పట్ల అవగాహన కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై శిక్షణ అందుతుంది. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వివిధ రంగాలకు సంబంధించిన ప్రాథమిక నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా ఉన్నత విద్యుత్ తో పాటు ఉద్యోగ అవకాశాలు సిద్ధమవుతున్నరు. తూర్పు గంగారం పాఠశాలలో నిర్వహిస్తున్న ఒకేషనల్ విద్యలో బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన విభాగంలో నలుగురు విద్యార్థులు 100కి వంద మార్కులు హెల్త్ కేర్ విభాగాలు ఇద్దరు విద్యార్థులు 100కు 100 మార్కులు సాధించడం విశేషం. మొత్తంగా ఆరుగురు విద్యార్థులు పూర్తి మార్కులు సాధించడం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రుల ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైయస్సార్ కె ప్రసాద్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు పాఠశాలలకు గర్వకారణమని ఒకేషనల్ విద్య ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందిస్తూ భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకునేలా తీర్చి దిద్దుతామన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ సీనియర్ ఉపాధ్యాయులు పవన్ కుమార్ రెడ్డి పాఠశాల ఓకేషనల్ ట్రైనర్ లు వై. అంజిబాబు సి.హెచ్ దావీదు మరియు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 11: (కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగాను వైభవంగాను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి.

వేడుకలకు హాజరైన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

విద్యార్థులందరూ మంచి లక్ష్యాలను ఎన్నుకొని ఆ లక్ష్య సాధన కోసం అధ్యాపకుల సలహాలు సూచనలు తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.జీవితంలో మంచి ఉన్నతమైన స్థానంలో నిలవాలని,ప్రభుత్వం కల్పించిన అన్ని మౌలిక సదుపాయాలు ఉపయోగించుకొవాలని సూచించారు. ఉన్నత ఫలితాలు సాధించి కళాశాలని రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బందెల సుజాత కిషన్ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రైవేట్ కళాశాలకు దీటుగా ఇక్కడి కళాశాలకు మంచి పేరున్నదని ఆమె కొనియాడారు. ప్రతి ఏడూ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడం ఇందుకు నిదర్శనమని ఆమె అన్నారు. పదవ తరగతి వరకు విద్యార్థున ఒక ఎత్తైతే ఇంటర్మీడియట్ విద్యా వ్యక్తి భవిష్యత్తు కీలకంగా సూచించే దశ అని ఆమె పేర్కొన్నారు. కష్టపడి చదివి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని తద్వారా తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ , కళాశాల అధ్యాపకులు యాదగిరి, రాజేశ్వర్ రెడ్డి,రాజమౌళి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, నీరజ, రజిత,సీతారామయ్య,నరేష్, అశోక్, సుజాత, అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ఓబీ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించిన కాలనీవాసులు

## బాధితులకు మద్దతుగా నిరసనలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11



ఓల్డ్ మల్కాజిగిరి, బాల సరస్వతి నగర్, లక్ష్మీ సరస్వతి నగర్, సర్దార్ పటేల్ నగర్, దుర్గా నగర్, కృష్ణ సాయి కాలనీ, హైదర్ నగర్ ప్రధాన రోడ్డు మీదుగా ఆర్ఓబీని నిర్మించి జెడ్‌టీఎస్-- లాలాపేట్ బ్రిడ్జ్‌కు అనుసంధానం చేసే ప్రతిపాదనను కాలనీవాసులు తీవ్రంగా వ్యతిరేకించారు.

ఈ ప్రతిపాదనకు సంబంధించి రైల్వే, మల్కాజిగిరి మండల రెవెన్యూ అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి మార్కింగ్ పాయింట్లను పరిశీలిస్తుండగా, విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిసర కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, ఆర్ఓబీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని బాధితులకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతిపాదిత ఆర్ఓబీ నిర్మాణం వల్ల సర్దార్ పటేల్ నగర్, దుర్గా నగర్, కృష్ణ సాయి కాలనీ, బాల సరస్వతి నగర్, లక్ష్మీ సరస్వతి నగర్, హైదర్ నగర్, ఉప్పరిగూడ, ఓల్డ్ మల్కాజిగిరి తదితర ప్రాంతాల్లోని ప్రజలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపులా సుమారు 400 ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, దీనివల్ల బాధిత కుటుంబాలకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు.

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్ఓబీ ప్రతిపాదనను చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తానని జగదీష్ గౌడ్ తెలిపారు. కాలనీవాసుల ప్రయోజనాలను కాపాడేందుకు వారి తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన షెడ్యూల్ వివరాలు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 11;

మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు 12.9.2026 అనగా శనివారం ఉదయం 10 గంటలకు కారంపూడి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు ఆలయ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న పలిశెట్టి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో, ఉదయం 10.30 గంటలకు కారంపూడి మండల కేంద్రంలో రూ. 42 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవంలో, ఉదయం 11 గంటలకు కారంపూడి మండల కేంద్రంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల నందు రూ. 50 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవంలో, ఉదయం 11.30 నిమిషాలకు దుర్గి మండలం, అడిగొప్పల శ్రీ నిదానంపాటి అమ్మవారి దేవస్థానం వద్ద రూ.70 లక్షల నిధులతో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు, వాటర్ సంపు నిర్మాణాలకు జరిగే భూమిపూజా కార్యక్రమంలో, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు రెంటచింతల మండలం, గోలి గ్రామం వద్ద రూ.1 కోటి 96 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని మాచర్ల శాసనసభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.



జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు.

# చేనేత సమస్యలపై శాసనమండలిలో గళమెత్తిన ఎమ్మెల్సీ ఎల్. రమణ

(జన సముద్రం న్యూస్)

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని నేత కార్మికులు, చేనేత రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను శాసనమండలిలో ఎమ్మెల్సీ ఎల్. రమణ ప్రస్తావిస్తూ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత 16 నెలలుగా పెండింగ్‌లో ఉన్న త్రిఫ్ట్ ఫండ్ నిధులతో పాటు, దాదాపు మూడు నెలలుగా నిలిచిపోయిన చేనేత చేయూత నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆగస్టు 7న చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన నేతన్న భీమా ప్రీమియం నిధులు విడుదల కాకపోవడంతో పథకం కొనసాగడం లేదని, ఇందుకు అవసరమైన నిధులను వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

చేనేత సహకార సంఘాల్లో పేరుకుపోయిన వస్త్రాలను టెస్కో (టూజూ) ద్వారా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, తద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని సూచించారు. చేనేత కార్మికులకు ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీ పాక్షికంగానే అమలైందని, మిగిలిన అర్హులైన కార్మికులకు కూడా రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. అదేవిధంగా సున్నా వడ్డీ నిధులు విడుదల కాకపోవడంతో కార్మికులకు కొత్త రుణాలు అందడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

ఇటీవల ఎన్నికలు నిర్వహించిన చేనేత సహకార సంఘాలకు వెంటనే ఉత్పత్తి ఆర్డర్లు (ప్రొడక్షన్ ప్రోగ్రామ్) కేటాయించి కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించాలని కోరారు. 60 ఏళ్లు దాటిన నేత కార్మికులకు భీమా వర్తించనందున, గతంలో అమలు చేసిన విధంగానే ప్రభుత్వం తరఫున సహాయక నిధులు అందించాలని విజ్ఞప్తి చేశారు.

గౌడ, గీత కార్మికులకు సొసైటీ గుర్తింపు కార్డుల ఆధారంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విధంగానే, చేనేత సంఘాల సభ్యులకు జారీ చేసిన గుర్తింపు కార్డుల ఆధారంగా 50 ఏళ్లు దాటిన నేత కార్మికులందరికీ పింఛన్లు అందించాలని కోరారు.

అలాగే నూలు, రసాయనాలపై జీఎ

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ముందడుగు





## ముక్తిధామంలో బోర్‌వెల్ పనులకు శ్రీకారం.. లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11

తుర్కపల్లి డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకత్వం ముందడుగు వేసింది. సంజీవరెడ్డి గార్డెన్స్ సమీపంలోని ముక్తిధామం శ్మశానవాటికలో నూతన బోర్‌వెల్ తవ్వకం పనులను ప్రారంభించారు. ఈ బోర్‌వెల్ అందుబాటులోకి వస్తే శ్మశానవాటికను వినియోగించే ప్రజలకు నీటి సౌకర్యం మెరుగుపడనుంది.

అనంతరం మచ్చబొల్లారం యాదవ సంఘంలో లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. డిజిటల్ సేవలతో అనుసంధానం ద్వారా రేషన్ సంబంధిత సేవలను ప్రజలు మరింత సులభంగా పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, ఆనంద్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సంపత్ యాదవ్, అలోక్ రెడ్డి, సాయి కిరణ్, సందీప్, వెంకటేష్, రఘు, దేవా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ మత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా శాంతి హోమం

మొగల్తూరు సెప్టెంబరు 11 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం లో కనకదుర్గమ్మ బీచ్ లో ఏం చేసియున్న శ్రీ శ్రీ శ్రీ మత్యనారాయణ స్వామివారి ఆలయం నందు శనివారం ఉదయం శ్రావణమాసం ఆఖరి శుక్రవారం అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రవీణ్ కుమార్ ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. భక్తులు సమక్షంలో ఘనంగా అభిషేకాలు సామూహిక కుంకుమ పూజలు వరలక్ష్మి వ్రత పూజలు శాంతి హోమం ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ సమీప గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కుంకుమ పూజలను వరలక్ష్మి వ్రత పూజల్లోనూ శాంతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించి అనంతరం ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# 12 ఏళ్ల బాలికకు బాల్య వివాహం

## సహకరించిన ఎనిమిది మందిపై కేసు నమోదుచేసిన మొగల్తూరు పోలీసులు

మొగల్తూరు/ భీమవరం సెప్టెంబరు 11 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్




12 ఏళ్ల బాలికకు 28 ఏళ్ల యువకుడితో బాల్య వివాహం జరిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు మొగల్తూరు పోలీసులు ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాలికకు 28 ఏళ్ల యువకుడితో వివాహం జరిగినట్లు అధికారులకు ఫిర్యాదు అందింది. మొగల్తూరు ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ విజయకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. భీమవరం డీసీపీయూ కార్యాలయం నుంచి అందిన సమాచారంతో సెక్టార్ సూపర్‌వైజర్ విజయకుమారితో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది బాలిక స్వగ్రామానికి వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. విచారణలో బాలికకు బాల్య వివాహం జరిగినట్లు గుర్తించిన అధికారులు ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. బాల్య వివాహానికి సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మరికొందరిపై కూడా సెక్టార్ సూపర్‌వైజర్ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు మొత్తం ఎనిమిది మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మెరుగైన వైద్యం అందించాలి : నవులూరి శివారెడ్డి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 11;



ఇటీవల మాచర్ల మండలం లోని జమ్మలమడక గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కోరారు. ఇలాంటి ప్రమాదాలు జరగటం దురదృష్టకరమని శివారెడ్డి అన్నారు.

నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# అంతర్జాతీయ సాంకేతిక బదిలీలో న్యాయపరమైన అంశాలు అత్యంత కీలకం

**-- అంతర్జాతీయ న్యాయవాది డాక్టర్ కరణం రాజేష్ కుమార్**

**అనలిటికా ల్యాబ్ ఇండియా కాన్ఫరెన్స్‌లో వివిధ దేశాల ప్రతినిధులతో చర్చలు**

అంతర్జాతీయ స్థాయిలో ఒక దేశం నుంచి మరో దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేసే ప్రక్రియలో న్యాయపరమైన అంశాలు అత్యంత కీలకమని అంతర్జాతీయ న్యాయవాది, ఇంటర్నేషనల్ లీగల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఐఎల్‌పీయూ) డైరెక్టర్ డాక్టర్ కరణం రాజేష్ కుమార్ అన్నారు.

హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో నిర్వహించిన అనలిటికా ల్యాబ్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానం, మేధో సంపత్తి హక్కులు, పేటెంట్ హక్కులు, పరిశోధన--అభివృద్ధి, అంతర్జాతీయ వాణిజ్యం, వాటికి సంబంధించిన న్యాయపరమైన అంశాలపై వివిధ దేశాల ప్రతినిధులతో చర్చించారు.

భారతదేశం శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందాలంటే ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం ఎంతో ముఖ్యమని డాక్టర్ రాజేష్ కుమార్ పేర్కొన్నారు. అదే సమయంలో భారతదేశంలో అభివృద్ధి చేసిన సాంకేతికతను ఇతర దేశాలకు తీసుకెళ్లడం ద్వారా భారతీయ పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు, వ్యాపార సంస్థలకు అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

అయితే ఒక దేశం నుంచి మరో దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం కేవలం వ్యాపార ప్రక్రియ మాత్రమే కాదని, ఇందులో మేధో సంపత్తి హక్కులు, పేటెంట్లు, లైసెన్సింగ్, సాంకేతిక యాజమాన్యం, గోప్యత, వ్యాపార రహస్యాలు, చెల్లింపులు, బాధ్యతలు, వివాద పరిష్కారం, ఇతర దేశాల చట్టాలు వంటి అనేక అంశాలు ఉంటాయని వివరించారు.

అంతర్జాతీయ సాంకేతిక బదిలీ ఒప్పందాల్లో సాంకేతికతపై



అసలు యాజమాన్య హక్కులు ఎవరివి, పేటెంట్ హక్కులు ఎవరి వద్ద ఉంటాయి, ఏ దేశంలో ఎంతకాలం దాన్ని ఉపయోగించవచ్చు, ఇతరులకు తిరిగి బదిలీ చేసే హక్కు ఉందా, లైసెన్స్ నిబంధనలు ఏమిటి, రాయల్టీలు మరియు ఇతర చెల్లింపులు ఎలా జరగాలి వంటి అంశాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు.

అదేవిధంగా గోప్యత నిబంధనలు, వ్యాపార రహస్యాల పరిరక్షణ, ఒప్పంద ఉల్లంఘనకు పరిహారం, నష్టపరిహారం, ఒప్పంద రద్దు, వివాద పరిష్కారం, ఆర్బిట్రేషన్, వివాదం తలెత్తినప్పుడు ఏ దేశ చట్టాలు వర్తించాలి, ఏ కోర్టుకు న్యాయ పరిధి ఉండాలి వంటి అంశాలపై ముందుగానే స్పష్టమైన ఒప్పందం ఉండటం చాలా అవసరమని తెలిపారు.

విదేశాల నుంచి భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకువచ్చే సంస్థలు సంబంధిత పేటెంట్ యాజమాన్యం, మేధో సంపత్తి హక్కులు, లైసెన్సింగ్ పరిమితులు, ప్రభుత్వ అనుమతులు, విదేశీ మారక నియంత్రణలు, పన్నులు, డేటా రక్షణ, పోటీ చట్టాలు తదితర నిబంధనలను న్యాయపరంగా పరిశీలించిన తర్వాతే ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా భారతదేశంలో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాలకు బదిలీ చేసే భారతీయ సంస్థలు తమ పేటెంట్లు, ఆవిష్కరణలు, డిజైన్లు, బ్రాండ్లు, సాఫ్ట్‌వేర్, పరిశోధన ఫలితాలు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార రహస్యాలను ఆయా దేశాల చట్టాలకు అనుగుణంగా ముందుగానే రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

"భారతదేశ పురోగతికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో, అంతర్జాతీయ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేసే సమయంలో భారతీయ సంస్థల హక్కులు, పెట్టుబడులు, ఆవిష్కరణలు, వ్యాపార ప్రయోజనాలకు న్యాయపరమైన రక్షణ కల్పించడం కూడా అంతే అవసరం" అని డాక్టర్ కరణం రాజేష్ కుమార్ పేర్కొన్నారు.

పరిశోధన--అభివృద్ధి, ఆవిష్కరణలు, సాంకేతిక బదిలీ, మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ సమన్వయంతో ముందుకు సాగితే భారత్ ప్రపంచ శక్తిగా, ఆర్థిక శక్తిగా మరింత వేగంగా ఎదగగలదని ఆయన అభిప్రాయపడ్డారు.

కాన్ఫరెన్స్‌లో భాగంగా దక్షిణ కొరియా, సింగపూర్, చైనా, అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా దేశాలకు చెందిన వివిధ ప్రతినిధులతో సాంకేతిక బదిలీ, మేధో సంపత్తి హక్కులు, పేటెంట్ హక్కులు, అంతర్జాతీయ సాంకేతిక సహకారం, న్యాయపరమైన అంశాలపై డాక్టర్ కరణం రాజేష్ కుమార్ చర్చించారు.

విస్తృత న్యాయ అనుభవం కలిగిన చీఫ్ లీగల్ అడ్వైజర్ రాపోలు భాస్కర్ సహకారంతో ఇంటర్నేషనల్ లీగల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఐఎల్‌పీయూ) భారతీయ సంస్థలతో పాటు అంతర్జాతీయ సంస్థలకు సాంకేతిక బదిలీ, మేధో సంపత్తి హక్కులు, పేటెంట్ హక్కులు, అంతర్జాతీయ ఒప్పందాలు, న్యాయపత్రాల రూపకల్పన, అంతర్జాతీయ వ్యాపార చట్టాలకు సంబంధించిన అంశాల్లో న్యాయ సలహాలు అందిస్తోంది.

ఈ కార్యక్రమంలో షార్ని, వంశిక, ముఖేష్, శ్రీరామ్ పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలకు ముందస్తుగా అనుమతి పొందాలి:-ఎస్సై బాలకృష్ణ



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11: డిండి :-**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలో గణేశుని నవరాత్రి ఉత్సవాలకు పోలీస్ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ బాలకృష్ణ సూచించారు.శుక్రవారం ఎస్సై మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు,
మంటపాల ఏర్పాటు కొరకై నిర్వాహకులు ముందస్తుగా పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని కోరారు.ఉత్సవ కమిటీ వారు ముందుగా సమాచారం అందిస్తే మంటపాల వివరాలను నమోదు చేసి,ఉత్సవాల నిర్వహణకు భద్రత ఏర్పాట్లు,ధ్వని నియంత్రణ,నిమజ్జన కార్యక్రమాలు తదితర అంశాలపై సలహాలు,సూచనలు అందిస్తామని పేర్కొన్నారు.ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా,భక్తిశ్రద్ధలతో జరుపుకోవాల్సిన బాధ్యత మంటప నిర్వహకులపై ఉందని అన్నారు.మండల ప్రజలు,ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎల్కతుర్తి మండలం కేంద్రంలో నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసిన నూతన సీఐ: శ్రీనివాస్

### ప్రజల సహకారంతో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 11(జనసముద్రం):**



హనుమకొండ జిల్లాఎల్కతుర్తి సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే. శ్రీను సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎల్కతుర్తి, ముల్కనూర్, వంగర తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తున్నారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానికులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై ఆరా తీస్తున్నారు.

ప్రస్తుతం వినాయక చవితి ఉత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో నిమజ్జన కార్యక్రమాలు పూర్తయ్యే వరకు పోలీసు సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సీఐ ఆదేశించారు. వినాయక మండపాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లు, భక్తుల రాకపోకలు, ఊరేగింపు మార్గాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని సూచిస్తున్నారు.రాత్రివేళ నైట్ పెట్రోలింగ్ ముమ్మరం

గ్రామాల్లో పగటిపూట తనిఖీలతో పాటు రాత్రివేళల్లో నైట్ పెట్రోలింగ్‌ను సైతం ముమ్మరం చేసినట్లు సీఐ తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులపై నిఘా ఉంచి వారి వివరాలను పరిశీలించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ముఖ్యమైన కూడళ్లు, బస్టాండ్‌లు, రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో పోలీసుల గస్తీ నిరంతరం కొనసాగించాలని, ప్రజలకు భద్రతపై నమ్మకం కలిగే విధంగా పోలీసులు అందుబాటులో ఉండాలని సీఐ సూచించారు.చిన్నపాటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.బస్టాండ్ ప్రాంతంపై ప్రత్యేక నిఘా

ఎల్కతుర్తి మండల కేంద్రం హన్మకొండ, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల సరిహద్దు ప్రాంతాలకు సమీపంలో ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి ప్రజల రాకపోకలు అధికంగా ఉంటాయని సీఐ పేర్కొన్నారు. ముఖ్యంగా ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంతంలో ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ ఎక్కువగా ఉండే నేపథ్యంలో అక్కడ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం

ఎల్కతుర్తి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఎస్ఆర్ ఇంజనీరింగ్ యూనివర్సిటీ, ఎస్ఆర్ఆర్ ఫార్మసీ కాలేజీతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లు, లేడీస్ హాస్టళ్లు, రిలయన్స్ గ్యాస్, గ్రానైట్ కంపెనీలు తదితర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఐ సూచించారు.ముఖ్యంగా కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఉదయం, సాయంత్రం పెద్ద సంఖ్యలో బస్టాండ్ ప్రాంతానికి చేరుకునే సమయంలో పోలీసుల గస్తీ పెంచాలని, విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మహిళా విద్యార్థులు, ఉద్యోగులు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో కూడా ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు.నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు

వినాయక విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నామని సీఐ కే.శ్రీనివాస్ తెలిపారు. నిమజ్జన ఊరేగింపులు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.వినాయక ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్య జీవితాన్ని మారుస్తుంది

**విద్య వ్యవస్థ లో సమూల మార్పులు**
**మా హయాంలో విద్యకు అధిక నిధులు**
**-శాసన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణ విద్యా విధానంపై సభలో చర్చ జరగడం ఒక శుభ పరిణామం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సభ్యుల సూచనలపై సమీక్షించి తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని శాసనసభలో ముఖ్యమంత్రి తెలిపారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రెండు అంశాలను ప్రాధాన్యతగా తీసుకున్నారని ముఖ్యమంత్రి వివరించారు. దేశంలోని ఏ విద్యా సంస్థ అయినా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వేసిన పునాదులపైనే నిర్మితమైందన్నారు. ఇప్పుడున్న చాలా యూనివర్సిటీలు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసినవే అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

విద్య ఒక్కటే మన జీవితాల్లో వెలుగును తీసుకొస్తుందని సంపూర్ణంగా నమ్ముతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీపెక్ సర్వే నిర్వహించిందని... అందులో
సామాజిక వెనుకబాటుకు ఆస్తులు అంతస్తులు కాదు... విద్య లేకపోవడమే సామాజిక వెనుకబాటు తనానికి కారణమని సర్వేలో వెల్లడైందన్నారు. ప్రపంచంతో పోటీ పడాలంటే విద్య విధానంలో తీసుకు రావాల్సిన అంశంపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానం రూపొందించేందుకు విద్య కమిషన్ ను ఏర్పాటు చేశామని



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. విద్యా కమిషన్ అందించిన రిపోర్ట్ ను పరిశీలించేందుకు కేకే నేతృత్వంలో ఒక కమిటీని నియమించామని చెప్పారు. మీ సూచనలు, సలహాలను కేశవరావు కి అందిస్తే ప్రభుత్వం స్వీకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. విద్య కోసం 15 శాతానికి బడ్జెట్ ను పెంచడమే మా లక్ష్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పూర్తిస్థాయి విద్యా శాఖ మంత్రి లేడని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అంటున్నారు. ముఖ్యమంత్రి ఆ శాఖను నిర్వహిస్తున్నారంటే ఆది అత్యంత ప్రధానమైనదని అర్థం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా తాను ఎడ్యుకేషన్ సమీక్ష చేస్తే మొత్తం సిస్టమ్ వచ్చి సమీక్షలో ఉంటుందనే విషయం సభ్యుడికి తెలియకపోవడం బాధాకరం
అన్నారు. నాకు విద్యాశాఖపై ఒక ప్యాషన్ ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 2023-24 బడ్జెట్ లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా శాఖ కు రూ.19,093 కోట్లు కేట్లయిస్తే.. మా ప్రభుత్వం 2024-25 బడ్జెట్ లో రూ.21,292 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. 2025-26 బడ్జెట్ లో ఆ మొత్తాన్ని రూ.23,108 కోట్లకు, 2026-27 బడ్జెట్ లో రూ.26,647 కోట్లకు పెంచాం. కేవలం మూడేళ్లలో విద్యా శాఖ బడ్జెట్ ను రూ.7,554 కోట్లకు పెంచామని ముఖ్యమంత్రి చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55 రోజుల్లోనే 10,006 మంది టీచర్ల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.

చిన్న ఆరోపణ లేకుండా ఉద్యోగ నియామకాలు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పదేళ్లలో కేవలం 7857 మంది టీచర్లను నియమించారని గుర్తు చేశారు.

జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరానికి కూడా దృష్టిలో ఉంచుకుని విద్యా విధానం తీసుకొస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, తలరాతలు మార్చేది విద్యా అని నమ్మి విద్యా శాఖ నా దగ్గర పెట్టుకున్నా అని స్పష్టం చేశారు. కొన్నిసార్లు కొన్ని నిర్ణయాలు చేసినపుడు కొన్ని వివాదాలు జరుగుతాయని,

అలాంటిదే పాలిటెక్నిక్ కాలేజీలకు సంబంధించిన జీవో నెం.97 అని ముఖ్యమంత్రి అన్నారు. తాను విద్యా శాఖ మంత్రిగా బాధ్యత తీసుకున్నాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 86 వేల మంది పెరిగారని.. ఇది విద్యా శాఖ మంత్రిగా నా పనితీరుకు నిదర్శనం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సెప్టెంబర్ 5 న డా.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మ దినం పురస్కరించుకొని శుక్రవారం రోజు మండలంలోని 17 మంది మండల ఉత్తమ ఉపాధ్యాయులకు మండల పరిషత్ కార్యాలయము ఆత్మకూరు(ఎం)నందు సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ వి.లావణ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనదని తల్లిందండ్రులు జన్మ నిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారని తాము ఈరోజు ఈ స్థాయిలో ఉండడానికి గురువులె కారణమని తెలిపారు. ఎంపీడీఓ జె.రాములు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి పేదవారు అని వారిని విద్యావంతులుగా తీర్చి దిద్దివలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని అన్నారు.మండల విద్యాధికారి పి.వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లిదండ్రుల తరువాత మొదటి గురువు ఉపాధ్యాయుడే అని తమ దగ్గర విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి స్థిరపడి నప్పుడు మొదటగా సంతోషించే వ్యక్తి ఉపాధ్యాయుడేనని తెలిపారు. స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ సన్మానం అవార్డ్ గురువు యొక్క బాధ్యతను ఇంకా పెంచుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి,ధనలక్ష్మి,మాక్సూద్ అలీ, రాంబాబు,వెంకట్ నర్సయ్య, పద్మ ,సూపరింటెండెంట్ వెల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి, మండలంలోని ఉపాధ్యాయ సంఘ బాద్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల హై స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం మరియు ముందస్తు వినాయక చవితి వేడుకలు





యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల హై స్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం మరియు ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వందే మాతరం ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు తమకు విద్యానందించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.
ఉపాధ్యాయుల విలువైన సూచనలను ఆసక్తిగా విన్నారు.అదే విధంగా పాఠశాలకు 3 రోజులు సెలవులు రావడంతో పర్యావరణ హితమైన మట్టి వినాయకుణ్ణి విద్యార్థులే తయారు చేసి ముందస్తు వినాయక చవితిని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల హెచ్ఎం దొడ్డి స్వామి విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ గురువులు అందించే విలువలతో కూడిన విద్యను పొంది గొప్పగా ఎదగాలని,నైతిక విలువలు పెంపొందించుకోవాలని పర్యావరణంను పరిరక్షించుకోవాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. వందేమాతరం ఫౌండేషన్ వాలంటీర్ గాదె పారిజాత, పాఠశాల శ్రేయోభిలాషి మన్నె పద్మా రెడ్డి,ఎపీఎస్ చైర్మన్ బతిని వెంకటమ్మ, ఉపాధ్యాయులు తిరుమల రెడ్డి,వెంకటేశ్వర్లు,మనోహర్ , వసంత,ఎ మంజుల, త్రివేణి ప్రసాద్ ,జి మంజుల, సరోజ, పాల్వంచ హరికిషన్, నాగలక్ష్మి , శ్రీశైలం, సునీత, ఆఫీస్ సిబ్బంది రాకేష్, జాకీర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు సత్కారాలు





**జనసముద్రం న్యూస్, మధుర వాడ,విశాఖపట్నం,సెప్టెంబర్12**

డాక్టర్ అంబేద్కర్ కమిటీ హాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులు వయసు బరువు ప్రాతిపదికంగా నిర్వహించిన కుమితే కాటా విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులు బి. సమిత్ నందన్ కటాస్ సిల్వర్ కుంతిలో గోల్డ్,టి.బాల స్వరూప్ యూహిత్ కాటా లో సిల్వర్ కుమ్మితే లో సిల్వర్, డి. తనుజ్ కార్తికేయ అండర్ నైన్ కాటాలో బ్రాంచ్ మెడల్, సయ్యద్ ముహమ్మద్ రజ కి కాటా లో సిల్వర్ కుమితెలో సిల్వర్, బి. కుషాల్ రెడ్డి అండర్ 11 కాటాలో బ్రాంచ్ మెడల్, కుమితీలో బ్రాంచ్ మెడల్, డి యోషిత అండర్ టెన్ కటాలో బ్రాంచ్ మెడల్, ఎన్ రితిక కాటా లో సిల్వర్ కుమితేలో బ్రాంచ్ మెడల్,జి ప్రవళిక కాటా నందు బ్రాంజ్ మెడల్, వి తేజశ్రీ అండర్ 12 కాటాలో సిల్వర్ మెడల్ సాధించారు. పథకాలు సాధించిన వారిని,కోచ్ బి రాజేశ్వరరావు ని ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ మనోజ్ గారు స్కూల్ సిబ్బంది అభినందించారని తెలియజేశారు.

## మొగల్తూరు ప్రధాన రహదారిపై దర్శనమిచ్చిన ట్రాన్స్‌పోర్టబుల్ హౌస్



**మొగల్తూరు సెప్టెంబర్ 11 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు ప్రధాన రహదారిపై గురువారం ఆసక్తికర దృశ్యం కనిపించింది. ట్రాన్స్‌పోర్టబుల్ హౌస్‌ను ప్రత్యేక వాహనంపై తరలిస్తుండగా స్థానికులు ఆసక్తిగా తిలకించారు. సాధారణంగా ఇళ్ల నిర్మాణానికి భిన్నంగా, ముందుగానే తయారు చేసిన నిర్మాణాన్ని వాహనంపై ఉంచి మరో ప్రాంతానికి తరలిస్తున్న ఈ దృశ్యం పలువురిని ఆకట్టుకుంది. రోడ్డుపై భారీ నిర్మాణంతో వాహనం వెళ్తుండటంతో కొంతసేపు వాహనదారులు ఆసక్తిగా గమనించారు. ప్రస్తుతం ఇలాంటి మాడ్యులర్, ట్రాన్స్‌పోర్టబుల్ హౌస్‌లపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో మొగల్తూరు ప్రధాన రహదారిపై కనిపించిన ఈ దృశ్యం ప్రత్యేకంగా నిలిచింది.

## జనసేన పార్టీలోకి చేరిన వైసిపి నాయకులు





**- పసలదీవి లో ఎమ్మెల్యే నాయకర్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం**

**- భారీగా హాజరైన కూటమి నాయకులు గ్రామస్తులు**

**నరసాపురం సెప్టెంబర్ 11 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన పార్టీ అధినేత మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నాయకత్వ లక్షణాలకు ఆకర్షితులై నరసాపురం మండలం పసలదీవి గ్రామానికి చెందిన కొట్టు రంగారావు తన 50 మంది అనుచరులతో కలిసి వైసీపీ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కొట్టు రంగారావు తోపాటు ఆయన అనుచరులకు జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

## తెలంగాణలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్ మార్పు
## క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలుకు అక్టోబర్ 7 వరకు గడువు పొడిగింపు

**జన సముద్రం న్యూస్। నాంపల్లి। నల్లగొండ। సెప్టెంబర్ 11**

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను సవరించింది.సవరించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం వెల్లడించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితాపై క్లెయిమ్స్ అభ్యంతరాలు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7 2026 వరకు గడువు పొడిగించారు.

గతంలో ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. క్లెయిమ్స్ అభ్యంతరాలపై నోటీసుల జారీతో పాటు వాటి పరిష్కార ప్రక్రియను నవంబర్ 5 2026 వరకు కొనసాగించనున్నారు. అనంతరం నవంబర్ 9 2026న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు.

సవరించిన ముఖ్య తేదీలు: క్లెయిమ్స్ అభ్యంతరాల దాఖలు: ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు. క్లెయిమ్స్ అభ్యంతరాల పరిష్కారం: ఆగస్టు 17 నుంచి నవంబర్ 5 వరకు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ: నవంబర్ 9 2026. ఓటర్లు ఈ అదనపు గడువును సద్వినియోగం చేసుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు ఇతర వివరాలను పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు.

## అబ్దుల్లాపూర్‌లో చెత్త డబ్బాల పంపిణీ
## తడి, పొడి చెత్తపై గ్రామస్తులకు అవగాహన




**లోకేశ్వరం సెప్టెంబర్ 11,జన సముద్రం**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చే చర్యల్లో భాగంగా తడి చెత్త, పొడి చెత్త,శానిటరీ చెత్తతో పాటు ఇతర వ్యర్థాలను వేర్వేరుగా నిల్వ చేసేందుకు అవసరమైన డబ్బాలను ఈరోజు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులకు తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం,డబ్బాల్లో వేయడం,చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తడి చెత్తలో ఆహార పదార్థాల అవశేషాలు, కూరగాయలు, పండ్ల వ్యర్థాలు వంటి కుళ్లిపోయే వ్యర్థాలు ఉంటాయని, పొడి చెత్తలో కాగితాలు, ప్లాస్టిక్, గాజు, లోహం వంటి పొడి వ్యర్థాలు ఉంటాయని వివరించారు.

ప్రతి ఇంటి నుంచి చెత్తను తడి, పొడి, శానిటరీ వ్యర్థాలుగా వేరు చేసి అందించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచవచ్చని అధికారులు సూచించారు. గ్రామస్తులు ఈ కార్యక్రమానికి సహకరించి పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దడిగ జయలలిత, ఉప సర్పంచ్ సాయినాథ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, వార్డు సభ్యులు శ్రీకాంత్, లింగారెడ్డి, సాయినాథ్, సుదర్శన్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్వోదయ భూములను పేదలకు పంచాలి

**- స్ఫూర్తి ప్రదాత ఆచార్య వినోబా భావే**

**- భూదాన యజ్ఞం ఉద్యమం మాత్రమే కాదు..**

**- సర్వ జన ప్రయోజన కారి**

**- పూర్వ డిప్యూటీ మేయర్ డా. దాడి సత్యనారాయణ**







**జనసముద్రం న్యూస్, ఒన్ టౌన్, జ్ఞాన పురం,విశాఖపట్నం,సెప్టెంబర్12,**

ఆచార్య వినోబా భావే ఎప్పటికీ జీవించి ఉన్నట్లేనని జీవీఎంసీ పూర్వ డిప్యూటీ మేయర్ డా దాడి సత్యనారాయణ పేర్కొన్నారు. ఆచార్య వినోబా భావే 131వ జయంతి స్వర్ణోత్సవం శుక్రవారం ఉదయం రీడింగ్ రూం ప్రాంగణం లో సర్వోదయ మండలి విశాఖపట్నం శాఖ అధ్యక్షులు డాక్టర్ వేమలి త్రినాధరావు సారధ్యంలో జరిగింది. వినోబా భావే చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దాడి సత్యనారాయణ మాట్లాడుతూ భూదాన ఉద్యమంలో జాతికి చేసిన మేలును ప్రస్తావించారు.

1951 ఏప్రిల్ 18న తెలంగాణ ప్రాంతంలోని (అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) నల్గొండ జిల్లా పోచంపల్లి గ్రామంలో వినోబా భావే ఈ భూదాన యజ్ఞాన్ని ప్రారంభించారన్నారు. వెనుకబడిన, భూమి లేని పేదలకు భూస్వాములు స్వచ్ఛందంగా భూమిని దానం చేయడమే ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యంగా పోరాడారన్నారు.

హింసాత్మక మార్గాలకు స్వస్తి చెప్పి, "హృదయ పరివర్తన" ద్వారా సామ్యవాదాన్ని సాధించవచ్చని ఈ ఉద్యమం నిరూపించిందన్నారు. ఎలాంటి ప్రభుత్వ చట్టాలు, బలవంతం లేకుండా కేవలం నైతిక విజ్ఞప్తితో వేలాది ఎకరాల భూమిని సేకరించడం దీని ప్రత్యేకతగాపేర్కొన్నారు. అన్యాక్రాంతం అయిపోతున్న సర్వోదయ భూములను పరిరక్షించడం లో సర్వోదయ(సర్వ్ సేవా సంఘ్)కి తన యొక్క సహకారాన్ని అందిస్తామన్నారు,,సర్వోదయ తో కలసి భూదాన్ భూముల పరిరక్షణకు జరిగే ఉద్యమంలో తాను కూడా పాల్గొంటాను అని చెప్పారు,,

విశాఖపట్నం అధ్యక్షులు డా. వేమలి త్రినాధరావు మాట్లాడుతూ 1955 ప్రాంతంలో వినోబా భావే పాదయాత్ర రూపంలో ఉత్తరాంధ్ర (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం) ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారన్నారు. విశాఖపట్నం జిల్లాలోని గిరిజన, మైదాన ప్రాంతాల్లోని పేద రైతులకు, గిరిజనులకు భూమిని అందించడానికి ఈ యాత్ర ఎంతో దోహదపడిందనీ డా వేమలి త్రినాధరావు గుర్తు చేశారు.

భూదానంతో పాటు విశాఖ పరిసర ప్రాంతాల్లో "గ్రామదాన్" (గ్రామంలోని భూమినంతటినీ ఉమ్మడి స్వత్తుగా ప్రకటించి పంచడం) అనే భావన ప్రాచుర్యం పొందిందన్నారు. గాంధేయ వాదుల పిలుపు మేరకు అనేకమంది స్థానిక భూస్వాములు ఎకరాల కొద్దీ భూమిని భూదాన ట్రస్టుకు అందజేశారనీ తెలిపారు.

భూదాన ఉద్యమం ద్వారా సేకరించిన భూములను పేదలకు పంపిణీ చేయడానికి, వాటిని పరిరక్షించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా "ఆంధ్రప్రదేశ్ భూదాన, గ్రామదాన బోర్డు" ను ఏర్పాటు చేసి చట్టభద్రత కల్పించిందనీ వినోబా భావే ఆశయాలను సమిష్టిగా జీవం పోద్దాం అని డా. వేమలి త్రినాధరావు పిలుపునిచ్చారు.

సర్వోదయ సభ్యుడు మహేంద్ర మాట్లాడుతూ ఆచార్య వినో భావే బహుభాషా కోవిదులు అని మరాఠీ హిందీ సంస్కృతం తెలుగు ఉర్దూ భాషల్లో అనర్గళంగా మాట్లాడేవారు అని దేశం అంత పర్యటించి భూస్వాముల వద్దనుంచి జమీందారులు వద్ద నుంచి భూమిని సేకరించి పేదలకు పంచారు అని చెప్పారు,,జాతి పిత మహాత్మాగాంధీ ఆచార్య వినోభ భావెను తన యొక్క సైద్ధాంతిక వారసుడుగా సంభోదించాడం జరిగింది అని చెప్పారు,, వినోబా భావే చేపట్టిన భూదాన ఉద్యమం వలన దేశంలో చాలా చోట్ల హింస మార్గంలో జరుగుతూన్న భు పోరాటాలు తగ్గుముఖం పట్టడం జరిగిందని చెప్పారు,,ఈనాడు అన్యాక్రాంతం అయిపోతున్న భూదాన్ భూములను ప్రభుత్వాల సహకారం తో పరిరక్షించలి అని చెప్పారు,, ఈ కార్యక్రమం లో హేమ వెంకటేశ్వరీ, శివ జ్యోతి, గిరి, ధన లక్ష్మి, కీర్తన్, నవరస మూర్తి, సంధ్య, మహేంద్ర, రాజు, పైలా అర్జునరావు, జే.శ్రీనివాసులు, జనార్ధన్, బీఎస్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైఫిల్ షూటింగ్ లో ప్రతిభ చాటిన సుభానీకు ఎమ్మెల్యే అంజిబాబు అభినందనలు

**భీమవరం సెప్టెంబర్ 11**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

జాతీయస్థాయి రైఫిల్ షూటింగ్ లో కాంస్య పతాకాన్ని సాధించడం మన జిల్లాకే గర్వకారణమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆగష్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో జరిగిన 17వ సౌత్ జోన్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్ లో భీమవరం ఛాంపియన్ స్పోర్ట్స్ అకాడమీ అధినేత సయ్యద్ సుభానీ కాంస్య పతాకాన్ని సాధించిన సందర్భంగా



శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అంజిబాబు వారిని అభినందించి సత్కరించారు.

ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ డిసెంబర్ లో జరిగే నేషనల్ రైఫిల్ షూటింగ్ లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రానికి భీమవరానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 50 మీటర్ల రైఫిల్ షూటింగ్ విభాగంలో విశేష ప్రతిభ కనబర్చి సుభానీ కాంస్య పతాకాన్ని సాధించి డిసెంబర్ లో జరిగే నేషనల్ రైఫిల్ షూటింగ్ ఛాంపియన్ షిప్ కు సుభానీ అర్హత సాధించారని అన్నారు. అనంతరం సుభానీ ని అభినందించి సత్కరించారు. కారుమూరి సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు భక్తులు ప్రాధాన్యత ఇవ్వాలి : కోకిలవాయి మఠం సురేష్ బాబు
## ప్రతి ఇంటా, ప్రతి మండపంలో మట్టి గణపతినే ప్రతిష్ఠించాలి

**హనుమకొండ సెప్టెంబర్ 11,(జనసముద్రం)**

వినాయక చవితి సందర్భంగా ప్రతి ఇంటిలో, ప్రతి వినాయక మండపంలో మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జంగమ సమాజం హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోకిలవాయి మఠం సురేష్ బాబు పిలుపునిచ్చారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పిల్లలు, పెద్దలు భక్తి భావంతో పాల్గొంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. మట్టి గణపతి ప్రతిమలను నిమజ్జనం చేయడం వల్ల నీటిలో సులభంగా కలిసిపోయి చెరువులు, నీటి వనరుల్లోని జీవజాలానికి హాని కలగకుండా ఉంటుందని తెలిపారు.రసాయనాలు, ఇతర పదార్థాలతో తయారు చేసిన ప్రతిమల వల్ల నీటి కాలుష్యం పెరిగి జలచరాలకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు.వినాయకుడిపై భక్తితో పాటు ప్రకృతిపై



బాధ్యతను కూడా చూపించాలని, మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్ఠించడం ద్వారా భావితరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.వినాయక మండపాల్లో విద్యుత్ సౌకర్యాలను జాగ్రత్తగా వినియోగించాలని, విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.వినాయక నవరాత్రులు, నిమజ్జనం రోజున డీజే పాటలు, అసభ్యకరమైన లేదా వికృతమైన చేష్టలకు దూరంగా ఉండాలని సురేష్ బాబు సూచించారు. భక్తి భావాన్ని పెంపొందించే పాటలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.భక్తి, సంప్రదాయం, పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యతనిస్తూ వినాయక నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి, గణపతి దేవుని కృపకు అందరూ పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.



## నేడు ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన..!
## రూ.3.58 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం..!

**జన సముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 11**

నియోజకవర్గ పరిధిలో శనివారం మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుడిగాలి పర్యటన ఉంటుందని శుక్రవారం శాసన సభ్యులు వారి కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. కారంపూడి మండల కేంద్రంలో రూ. 42 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల నందు రూ. 50 లక్షల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభిస్తారని, దుర్గి మండలం అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం వద్ద రూ. 70 లక్షలతో వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు, సంపు నిర్మాణ పనులు, రెంటచింతల మండలం గోలి గ్రామంలో రూ.1 కోటి 90 లక్షలతో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొంది.

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి: సీఐ ఏ.భాస్కర్, ఎస్సై యం. వాసు

**జన సముద్రం న్యూస్ ,సెప్టెంబర్ 11**
**,,పల్నాడు జిల్లా ప్రతినిధి**

వినాయక చవితి పండుగ సందర్భంగా కారంపూడి మండలంలో మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలు ప్రతిష్ఠించే వారు తప్పనిసరిగా.. ముందస్తు పోలీసుల అనుమతి తీసుకోవాలని సీఐ ఏ.భాస్కర్, ఎస్సై యం. వాసు సూచించారు. ఉత్సవ కమిటీలు ఉచిత సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా శుక్రవారం కారంపూడి సర్కిల్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు స్థల యజమాని, పంచాయతీ, అనుమతులు, ఫైర్, విద్యుత్ శాఖల నిబంధనలు పాటించాలని సూచించారు.

రహదారులకు, ట్రాఫిక్ ఇబ్బంది కలిగేలా మండపాలు, బ్యానర్లు ఏర్పాటు చేయరాదన్నారు. లౌడ్ స్పీకర్లు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, డీజేలు, మందుగుండు సామగ్రి వినియోగించరాదని స్పష్టం చేశారు. నిమజ్జన సమయంలో మద్యం, మత్తు పదార్థాలు సేవిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.





జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం ,సెప్టెంబర్,12,2026

# డిండిలో వరి ధాన్యం బహిరంగ వేలం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రంలో 2025-26 యాసంగి సీజన్లో పండించిన కేఎన్ఎం 1638 రకం గల నిల్వఉన్న 308.30 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని ఈనెల 17న ఉదయం 11 గంటలకు వ్యవసాయ క్షేత్రంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ సహాయ సంచాలకులు టి.వాసు ఒక ప్రకటన విడుదల చేశారు.ఆసక్తిగల కొనుగోలుదారులు 10,000 రూపాయల ధారావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

# దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చుండూరు దళిత పల్లె వీరుడు కొమ్మర్ల అనిల్ కుమార్ 35వ వర్ధంతి

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 11;**


అనిల్ కుమార్ 35వ వర్ధంతి సందర్భంగా జరిగే రాష్ట్ర సదస్సు 2026 సెప్టెంబర్ 10వ తారీఖున పెన్షన్ అసోసియేషన్ భవన్, అరండల్ పేట పోలీస్ స్టేషన్ వెనుక.గుంటూరు.స్ఫూర్తిప్రదాతలను స్మరించుకుందాం. ఉద్యమనేతలను గౌరవించుకుందాం. పల్లె వీరులు ప్రోత్సహించుకుందాం అని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి....బాబా సాహెబ్ అంబేద్కర్ భావజాలంతో జాతిజనులకు అండగా, అందుబాటులో ఉంటూ మానవ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. చుండూరు దళిత పల్లె వీరులు స్ఫూర్తి తో,"దళిత వీర అవార్డు 2026" సెప్టెంబర్ 10వ తేదీన 2026 పెన్షన్ భవనం అరండల్ పేటలో ఇవ్వటం జరిగింది. దళిత పల్లె వీరుడు మహోత్సవంలో భాగంగా... దళిత బహుజన





ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్య రావు, నీలం నాగేంద్రం, దళిత సీనియర్ నాయకులు కర్ర చిన్న రంగయ్య, దళిత సీనియర్ నాయకులు యరసాని జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా వరలక్ష్మీ వ్రతాలు.







**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 11 ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ మాస చివరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు అట్టహాసంగా, కన్నుల పండువగా జరిగాయి.స్థానిక అనివేటి మండప ఆవరణను ప్రత్యేకంగా ముస్తాబు చేసి, సుగంధ భరిత పుష్ప మాలికులతో సర్వాంగసుందరంగా అలంకరించారు. అలంకరించిన దివ్య వేదికపై లక్ష్మీదేవి అమ్మవారిని కొలువుదీర్చి, అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు సమర్పించారు. ఈ వేడుకలో ఆలయ ఈవో వి. త్రినాథరావు దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు వరలక్ష్మీ వ్రత మహత్యాన్ని, కథను భక్తులకు క్లుప్తంగా వివరించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సుమారు 3500 మంది మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత నిష్టతో ఆచరించారు. వ్రతంలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళా భక్తురాలికి దేవస్థానం వారే ఉచితంగా పూజ ద్రవ్యాలను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

స్వామివారిని దర్శించుకుని మధ్యాహ్నం శ్రీ వకుళామాత నిత్యాన్నదాన సదనంలో భక్తులందరికీ ఉచిత అన్నదాన ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. భక్తులు వీక్షించేందుకు ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు.దూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమ్మవారి సామూహిక వ్రతాలతో శ్రీవారి క్షేత్రం మహిళా భక్తులతో కిటకిటలాడింది. దేవస్థానం వారు కల్పించిన చక్కటి వసతులు, ఏర్పాట్ల పట్ల భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కరువు మండలాలుగా ప్రకటించాలి - బీకేఎంయూ

## ద్వారకాతిరుమల తహసీల్దార్ కార్యాలయం వద్ద బీకేఎంయూ ధర్నా




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 11 ద్వారకాతిరుమల**

రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల రీత్యా రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించాలని బీకేఎంయూ జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాలయేసు కోరారు.శుక్రవారం రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా ద్వారకాతిరుమల తహసీల్దార్ కార్యాలయం వద్ద బీకేఎంయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బాలయేసు మాట్లాడుతూ.. కరువు బారిన పడిన రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తిదారులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కూలీలకు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాత రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు కల్పించి రోజు కూలీ రూ.700 ఇవ్వాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 16 రకాల నిత్యావసర వస్తువులను ఉచితంగా ఇవ్వాలని, కరువు పింఛన్ కింద నెలకు రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీకేఎంయూ నాయకులు యడ్లపల్లి రమేష్, చిట్టూరి గంగాధరరావు, యడ్లపల్లి సుబ్బారావు, కుంచె నాగేంద్ర, గుదే ఆశీర్వాదం, జి.స్వప్న, గోలిమే రమేష్, గొల్లగూడెం ప్రసాద్, బిరుదుగట్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# యర్రబాలెం లో తిరిగిన హేమయ్య గుర్రం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 11;**

వినాయక చవితి పండుగ సందర్భంగా హేమయ్య గుర్రం రెండు రోజులు ముందుగానే పర్యటించటం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలోని ఇంటింటికీ తిప్పుతూ సందడి చేశారు. చిన్న పిల్లలు గుర్రం వెనుక తిరుగుతూ సందడి చేయటం విశేషం.

# సూరారం గ్రామం వద్ద అండర్‌పాస్ నిర్మించాలి

## సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు, రైతులు

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 11,(జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామానికి వెళ్లేందుకు ఎన్‌హెచ్563 రహదారి వద్ద సరైన దారి లేకపోవడంతో గ్రామస్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సూరారం స్టేజ్ వద్ద గ్రామంలోకి వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో నిత్యం సమస్యలు ఎదురవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై సూరారం గ్రామానికి చెందిన ప్రైవేట్ టీచర్ బచ్చు రాజేశ్వర్ రావుతో పాటు పలువురు గ్రామస్థులు ఇటీవల అనుమకొండ జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ శుక్రవారం సంబంధిత అధికారులను సూరారం గ్రామానికి పంపించారు. ఎన్‌హెచ్563 అధికారులు, ట్రాఫిక్ ఏసీపీ, ఎల్కతుర్తి ఎస్సై నరసింహారావు కానిస్టేబుల్ బక్కన్న తదితర అధికారులు గ్రామానికి చేరుకుని గ్రామస్థులు, రైతులతో మాట్లాడి సమస్యను



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. సూరారం నుంచి హన్మకొండకు వెళ్లి తిరిగి బస్సులో సూరారం స్టేజ్ వద్ద దిగిన తర్వాత గ్రామంలోకి రావడానికి సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.సూరారం గ్రామ రైతులకు చెందిన వ్యవసాయ భూములు ఎన్‌హెచ్563 రహదారికి ఆనుకుని ఉండటంతో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గ్రామంలో సుమారు 5 వేల నుంచి 6 వేల వరకు గేదెలు, గొర్రెలు ఉన్నాయని, వాటిని గ్రామం నుంచి బయటకు తీసుకెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో దాదాపు రెండు కిలోమీటర్ల వరకు నడిపించాల్సి వస్తోందని రైతులు, గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రతిరోజూ ఎదురవుతున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, సూరారం స్టేజ్ వద్ద గ్రామానికి అనుసంధానంగా అండర్‌పాస్ నిర్మించాలని రైతులు, గ్రామస్థులు అధికారులను కోరారు.గ్రామస్థుల సమస్యలను అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికిచర్యలుతీసుకుంటామని స్పందించినట్లు గ్రామస్థులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తక్కళ్ల పెల్లి సంపత్ రావు మాసాడి లింగారావు, బచ్చు రాజేశ్వర్ రావు (ప్రైవేట్ టీచర్) సాబీర్.తో పాటు పలువురు గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# జల ప్రదాతలుగా లావు,జూలకంటి జోడి..!

**- సువర్ణ అక్షరాలతో లిఖించేలా చరిత్ర సృష్టి ..!**
**- రూ.4 వేల కోట్లతో సాగు,తాగు నీటి ప్రాజెక్టులు..!**
**- మాచర్లలో మారుతున్న ప్రజల తలరాతలు..!**

**జనసముద్రంన్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11**

"ఎగువ పల్నాడు మొత్తం ఎటు చూసినా బీడులను తలపించే నెర్రెలిచ్చిన భూములు, దప్పికైతే ఆకాశంవైపు, ప్రభుత్వం అందించే వాటర్ ట్యాంకుల వైపు ఆశగా ఎదరుచూసే కళ్లు.. మాచర్ల నియోజకవర్గ ప్రాంత దుర్భర పరిస్థితికి అద్దంపడుతోంది "..! కూటమి ప్రభుత్వ రాకతో అటువంటి దయనీయ స్థితి నుంచి భావి తరాల భవిష్యత్తు తలరాతలు మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఏపీ వాటర్ మ్యాన్ గా జాతీయ స్థాయిలో ముద్రవేసుకున్న విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారథ్యంలో ఏడు దశాబ్దాలుగా పడకేసిన తాగు, సాగు నీటి ప్రాజెక్టులు రెండేళ్ల కాలంలో పరుగులు పెడుతున్నాయి.

**సువర్ణ అక్షరాలతో లిఖించే చెరగని చరిత్ర..!**

మాచర్ల నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా తాగు, సాగు నీటి ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనుమతులు, నిధుల తీసుకురావడం, కేటాయింపుల్లో జాప్యం లేకుండా వేగవంతం, పారదర్శకమైన పనుల పర్యవేక్షణ, అవినీతి రహిత కాంట్రాక్ట్ పనులు వంటివి ఒక క్రమ పద్ధతిలో పట్టుకురావడంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి లు విజయం సాధించారు. ఫలితంగా నియోజకవర్గానికి వేల కోట్ల ప్రాజెక్టులు క్యూ కట్టాయి. ఈ ప్రాజెక్టులన్నీ ప్రజల వర్తమాన, భవిష్యత్తు అవసరాలను దిశానిర్దేశం చేయనున్నాయి. ఏడు దశాబ్దాల కల.., కలగానే మిగిలిపోకుండా.. జీవం పోస్తూ.. వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. నిన్న ( గురువారం ) ఏపీ సచివాలయం లో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో వరికపూడిశెలకు చోటు లభించడం ప్రాజెక్ట్ నిర్మాణ



అవసరతా అంచనాలను మరింతగా పెంచాయి..! ప్రాథమికంగా జరగాల్సిన పనులపై ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు యంత్రాంగానికి నిర్ణీత సమయం నిర్దేశించారు. దీంతో.., ఇక వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపనతో పనిలేదు.., ప్రారంభోత్సవం డేట్ ఫిక్స్ చేయండి అన్న రీతిగా పనులు చకచక సాగేలా డైరెక్షన్ రానే వచ్చిందన్న ఆశాభావంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు ఒక అంచనకు వచ్చారు.

**రూ.4 వేల 200 కోట్లతో సాగు,తాగు నీటి ప్రాజెక్టులు..!**

వెల్దుర్తి మండలం, దమ్మర్లగొంది వద్ద వరికపూడిశెల ఎత్తిపోత ప్రాజెక్టు నిర్మాణం జరిగితే.., ఇక్కడి ప్రజలు తీవ్రంగా ఎదర్కొనే సాగు, తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపవచ్చునని కోస్లా కమిటి 1950లో నివేదిక ఇచ్చింది. తరువాత 2019, ఫిబ్రవరి నెలలో ప్రాజెక్టు రూ. 340.26 కోట్ల అంచనా నిధులతో ఫస్ట్ ఫేజ్ పనులను మేఘా ఇంజనీరింగ్ సంస్థకు అప్పగించింది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం. కానీ, తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు ఒక్కరూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే ఫారెస్ట్ క్లియరెన్స్ కు రూ. 14.05 కోట్లు, పైపులైన్ నెట్ వర్క్ కు అవసమైన భూ సేకరణకు రూ. 63.14 కోట్ల నిధులను విడుదల చేసింది. మరోవైపు ప్రజల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వస్తున్న వినతులు మేరకు మొదటి ఫేజ్ లోనే వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారంపూడి మండలాల పరిధిలోని దాదాపు 84,500 ఎకరాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి అన్నీ అనుమతులతో పనులు ప్రారంభించే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రాజెక్టుకు కీలకమైన



పర్యావరణ అనుమతులు, చట్టబద్ధమైన క్లియరెన్సులు, ప్రజాభిప్రాయ సేకరణ వేగవంతం చేసి.., సమగ్ర నివేదికలను వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. అన్నీ అనుమతులతో సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్, ముందస్తు సాధ్యాసాధ్యత నివేదిక సిద్ధమైతే దాదాపు డిసెంబర్ నెలలో రూ.3 వేల 227 కోట్ల నిధులతో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించే యోచనలో కూటమి ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. మరోవైపు నిమోజకవర్గంలో ఇప్పటికే గ్రామీణ తాగునీటి అవసరాలకు జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 800 కోట్లు, మాచర్ల పట్టణానికి అమృత్ స్కీం ద్వారా రూ. 153.47 కోట్లు, రెండెళ్ళ తాగునీటి ఖర్చు చేసిన వేయం కలిపి మొత్తంగా దాదాపు రూ. 1000 కోట్లకు పైగా ప్రభుత్వ ఖర్చు చేస్తోంది.

**మాచర్లలో మారుతున్న ప్రజల తలరాతలు..!**

మాచర్ల నియోజకవర్గంలో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని అన్నీ రంగాలు కూటమి ప్రభుత్వంలో గాడినపడుతున్నాయి. మౌలిక వసతులు, సదుపాయాలకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. మరోవైపు తాగు, సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఉపాధి రంగం కూడా పుంజుకునేందుకు దాదాపు 500 ఎకరాల్లో వెల్దుర్తి మండలం, పట్లవీడు వద్ద మెగా టెక్స్ టైల్ పార్క్ నిర్మాణం జరుగుతోంది. దీంతో పారిశ్రామికంగా నియోజకవర్గం బలమైన పునాదులు వేసుకుంటుంది. పల్నాడులో అత్యంత వెనుకబడి ప్రాంతాల్లో మాచర్ల నియోజకర్గంలో వస్తున్న, రాబోతున్న ప్రాజెక్టులన్నీ ప్రజల భవిష్యత్తు తలరాతలు మార్చడంలో ఎటివంటి అతిశయోక్తి లేదన్నది అక్షర సత్యం..!

# బిఎస్ఎన్ జూనియర్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**

గుడివాడ పట్టణంలోని గౌరీశంకర్‌పురంలో ఉన్న బిఎస్ఎన్ జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్ పార్టీని కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొనడంతో ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. 2002 నుంచి నేటి వరకు విద్యారంగంలో దిగ్విజయంగా ముందుకు సాగుతున్న బిఎస్ఎన్ కాలేజీ యాజమాన్యాన్ని విద్యార్థులు, పూర్వ విద్యార్థులు,తల్లిదండ్రులుప్రత్యేకంగాఅభినందించారు కళాశాల ప్రిన్సిపల్ డైరెక్టర్ బెండి సత్యనారాయణ, సెక్రటరీ కరస్పాండెంట్ కనకమహాలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భవిష్యత్తుకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారని వారు ప్రశంసించారు.

ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.కార్యక్రమంఆహ్లాదకరంగా,ఉత్సాహభరితం గా సాగింది.

# కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాలనకు అరుదైన గుర్తింపు రాష్ట్రస్థాయిలో 14వ ర్యాంక్!

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి వికేర్ కైకలూరు నియోజవర్గం సెప్టెంబర్ 11: కైకలూరు**

శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సమర్థవంతమైన నాయకత్వంలో కైకలూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పాలనా పనితీరు నివేదికలో కైకలూరు నియోజకవర్గం 81% స్కోర్‌తో ' గ్రేడ్ ఎ' సాధించి, రాష్ట్ర స్థాయిలో 14వ ర్యాంక్, ఏలూరు జిల్లా స్థాయిలో 2వ ర్యాంక్ సొంతం చేసుకుంది.

కీలక రంగాల్లో సాధించిన రికార్డు ర్యాంకులు:

ధాన్యం సేకరణ & ఫైర్ ఎన్ఓసి (100%



పురోగతి): రాష్ట్రంలో 1వ ర్యాంక్

ఎఫ్-లైన్ సర్వే: రాష్ట్రంలో 2వ ర్యాంక్ , పాఠశాల విద్య: రాష్ట్రంలో 3వ ర్యాంక్ , చిన్నారుల సంక్షేమం: రాష్ట్రంలో 9వ ర్యాంక్

, గంజాయి నియంత్రణ: రాష్ట్రంలో 10వ ర్యాంక్ , ప్రజా సంక్షేమం, రైతుల సంక్షేమం, విద్యా రంగం మరియు పారదర్శక పాలనకు ప్రాధాన్యమిస్తూ 74.25% ప్రజా ఆమోదం (పిపిపి) సాధించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ని నియోజకవర్గ నాయకులు, ప్రజలు అభినందించారు.

రాబోయే రోజుల్లో కైకలూరును రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు మరింత కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## పెద్ద కొదమగుండ్ల లైన్మెన్ గోపాల్ ఆకస్మిక మృతి



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 11**
దుర్గికి చెందిన విద్యుత్ శాఖ లైన్మెన్ గోపాల్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా గుండె పోటు తో మృతి చెందాడు. 2004లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఆయన ప్రస్తుతం కారంపూడి మండలం పెద్ద కొదమగుండ్ల గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారు.
గ్రామం లో మూడు సంవత్సరాల నుండి గ్రామంలో సేవలందిస్తున్నారు.
విధి నిర్వహణలో అందరి ఆదరాభిమానాలు పొందారు. మాచర్ల డీఈ సింగయ్య, ఏడీఈ ఆనందరావు భౌతికకాయానికి నివాళులర్పించి, అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబానికి రూ.25 వేలు సాయం అందజేశారు. మృతి చెందిన లైన్మెన్ గోపాల్ కుటుంబానికివిద్యుత్శాఖవారు అండగా ఉంటామంటూ కుటుంబానికి భరోసా కల్పించారు.
లైన్మెన్ గోపాల్ కుటుంబంలో ఒకరికి విద్యుత్ శాఖలో ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు.
యూనియన్ నాయకులు, సభ్యులు నివాళులర్పించారు.

## చుక్క నీటి కోసం చాతక పక్షుల మల్ల వరంలోతీవ్ర రూపం దాల్చిన తాగునీటి ఎద్దడి మరమ్మతుకు గురైన త్రీ-ఫేజ్ మోటార్



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 11**
,మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడిందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ మరియు ఎస్టి,నివాసితులు తాగునీరు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్తుల కథనం ప్రకారం.. ఎస్.సి. కాలనీలో ఉన్న తాగునీటి బోర్లకు అమర్చిన త్రీ-ఫేజ్ విద్యుత్ మోటార్ అకస్మాత్తుగా పాడైపోయింది. సాధారణంగా ఈ మోటార్ ద్వారానే ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుకు నీటిని సరఫరా చేసి, అక్కడి నుండి కుళాయిల ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తుంటారు. అయితే, ఈ ప్రధాన మోటార్ చెడిపోవడంతో పాటు, గ్రామంలోని మిగిలిన రెండు బోర్లు కూడా పూర్తిగా ఎండిపోవడంతో నీటి సమస్య జటిలంగా మారింది.ప్రస్తుతం స్థానిక ప్రజలు తాగునీటి కోసం సుమారు ఒక కిలోమీటర్ దూరం కాలినడకన వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ విషయమై 'మదర్ ఫౌండేషన్' మల్లవరం , అధ్యక్షులు జిల్లా బాబురావు మరియు జిల్లా సాగర్, సిద్దల కిషోర్, సిద్దల బాబురావు, సిద్దల ఏసుభ ,కాలనీ వాసులు కలిసి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారికి (MPDO) స్వరూప రాణి, రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన పాడైపోయిన త్రీ-ఫేజ్ మోటార్‌కు మరమ్మతులు చేయించాలని, లేదా కొత్త మోటారును ఏర్పాటు చేసి తమ తాగునీటి కష్టాలను తీర్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.


## నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీ ప్రారంభం

- **సెప్టెంబర్ 12న వర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, సీఎం చంద్రబాబు నాయుడు**
- **రూ.1.25 కోట్ల అంచనా వ్యయంతో పీఎం అభిమ్ పథకం కింద ఏర్పాటు**
- **అధ్యక్షత వహించనున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు**




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11:**
పల్నాడు జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య, నిర్ధారణ సేవలను అందించేందుకు నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీ ను ఈ నెల 12న శనివారం ప్రారంభించనున్నారని ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ల్యాబొరేటరీని వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.
నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు.కేంద్ర ప్రభుత్వ పీఎం అభిమ్ పథకం కింద సుమారు రూ.1.25 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీని ఏర్పాటు చేశారు.
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకార్యక్రమానికిఅధ్యక్షతవహించనున్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కాతెర హెన్రీ క్రిస్టినా, రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, అలపాటి రాజేంద్రప్రసాద్, టి.కల్పలతా రెడ్డి, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొననున్నారు.
ప్రత్యేక అతిథులుగా వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండియన్, ఐఏఎస్, ఆరోగ్యశాఖ కమిషనర్ మరియు ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ కె.వి.ఎన్. చక్రధరబాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా పాల్గొననున్నారు.

## ప్రతి రైతుకు ఎకరానికి పది వేలు ఆర్థిక సహాయం అందజేయాలి : భారత కమ్యూనిస్ట్ పార్టీ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, సెప్టెంబర్ 11;**
ప్రపంచ వ్యాప్తంగా ఎలెనినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం పూర్తిగా తగ్గిపోయింది. ఖరీఫ్ సీజన్ ముగింపు దశకు వచ్చినా జలాశయాల్లో నీరు అడుగంటింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వాతావరణ శాఖ అధికారులు తెలియజేసినా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోలేదు. అందుకనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. దీని వల్ల గ్రామాల్లో కరువు సంభవించి పంటలు వేయక, పనులు లేక, కూలీలు, రైతులు వలస పోతున్నారు. ముఖ్యంగా రొంపిచర్ల మండలంలోని రైతులు ఏ పంట వేయాలో తెలియక, వ్యవసాయ శాఖ వారు ఈ పరిస్థితులకు ఏ పంట వేయాలో తెలియజేయడంతో పొలాలన్నీ బీడు భూములుగా మారాయి. అలాగే ఈ మండలంలోని భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. అందువల్ల ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, కరువు భత్యంగా పదివేల రూపాయలు ప్రతి రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని మండల ఎమ్మార్వో కి భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున అర్జీ ఇవ్వడం జరిగింది.

## ఎమ్మెల్యే రాము అధ్యక్షతన గుడివాడ ప్రజావేదికలో...

### నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులతో సమావేశం

- **నూతన పెన్షన్ల దరఖాస్తుల సమయంలో వస్తున్న ఇబ్బందులపై చర్చ...**
- **సమావేశంలో వచ్చిన ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ...**
- **ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది: ఎమ్మెల్యే రాము**
- **సచివాలయాల్లో పర్యటించి పెన్షన్ దరఖాస్తుదారులకు సహాయం చేయండి...**
- **ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేయాలి: ఎమ్మెల్యే రాము**
- **90% సమస్యలు పరిష్కరించాం...మిగిలిన 10% కోసం చేస్తున్న కృషిని వివరించాలి**
- **కూటమి ప్రభుత్వంపై....ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే రాము**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధిస్తుంది: ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి**
- **కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు...**
- **గత పాలనలో అభివృద్ధి కంటే రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చారు:రావి**
- **ప్రజలను వర్గాలుగా విభజించి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు:రావి**
- **గుడివాడ అభివృద్ధికి ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో సమష్టి కృషి:రావి**





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**
ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము టీడీపీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఆయన అధ్యక్షతన గుడివాడ నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా నూతన పెన్షన్ల దరఖాస్తుల సమయంలోఎదురవుతున్నఇబ్బందులు,సచివాలయాల పరిధిలో ప్రజలకు తలెత్తుతున్న సమస్యలను మండలాల వారీగా నాయకులు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో నమోదు చేసిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిపరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.
**అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ**
ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా ప్రభుత్వానికి అనుసంధానంగా క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. నేడు సమావేశంలో తీసుకొచ్చిన సమస్యలను అధికారుల దృష్టికితీసుకెళ్లిపరిష్కరించేలాచర్యలు తీసుకుంటానని చెప్పారు.
నాయకులు సచివాలయాల పరిధిలో పర్యటిస్తూ నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన సహాయాన్ని అందించాలని రాము కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం కూడా పార్టీ శ్రేణుల బాధ్యతేనన్నారు. మనం 90% ప్రజల సమస్యలను పరిష్కరించగలుగుతున్నామని, కానీ మిగిలిన 10% సమస్యల పరిష్కారం కోసం మనం చేసిన కృషిని వారికి వివరించాలని తెలిపారు.
**ప్రజలకు చేసిన మంచిని తెలియజేయాలి....**
ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారని రాము పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామ గ్రామాన, వార్డు వార్డున ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు.
ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతుతో కూటమి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు.
గుడివాడ పట్టణంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక మార్పులు తీసుకొచ్చామని, గతంలో ట్యాంకర్లపై ఆధారపడిన పరిస్థితిని అధిగమించి ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టామని రావి తెలిపారు. గుడివాడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.
గత పాలనలో అభివృద్ధి కంటే రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చారని, ప్రజలను వర్గాలుగా విభజిస్తూ రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నాలు జరిగాయని రావి విమర్శించారు. ప్రస్తుతం గుడివాడను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో కూటమి నాయకులు సమష్టిగా పనిచేస్తున్నారని అన్నారు.
కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని రావి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.
సమావేశంలో గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,గుడివాడ,రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి,దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు, కార్పొరేషన్ డైరెక్టర్లు దింట్యాల రాంబాబు,మజ్జాడ నాగరాజు,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం ప్రసాద్, క్లస్టర్ ఇన్చార్జులు తాతినేని మురళి, ఉప్పల వెంకటేశ్వరరావు,మాదాల సురేష్, పంచమర్తి శ్రీనివాసరావు, నేరుసు కాశి, సయ్యద్ జబిన్, తోకల క్రాంతి, వీరవరపు వంశీ, కొడాలిరామరాజు, వల్లభనేని సుబ్బారావు,యూనిట్, బూత్, ఇన్చార్జులు, వార్డు, గ్రామ పార్టీల అధ్యక్ష కార్యదర్శులు, గుడివాడ నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు నిబంధనలు, భద్రతా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**



కృష్ణా జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుడివాడ II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న గణేష్ మండపాలను గుడివాడ II టౌన్ ఇన్స్పెక్టర్ జె ఆర్ కె హనీష్, ఎస్సై లు, రెవెన్యూ, అగ్నిమాపక, మున్సిపల్ మరియు విద్యుత్ శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి, నిర్వాహకులకు అవసరమైన సూచనలు మరియు భద్రతా జాగ్రత్తలను తెలియజేశారు.
వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపు మరియు నిమజ్జనం సందర్భంగా ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వాహకులు క్రింది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.
నిర్వాహకులు పాటించవలసిన ముఖ్య నిబంధనలు:

1. గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధిత పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలి.
2. గణేష్ ఉత్సవ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా " గణేష్ ఉత్సవ నెట్ నమోదు చేసుకోవాలి (ఎన్రోల్మెంట్ రిజిస్టర్/) చేసుకోవాలి.
3. రహదారులను ఆక్రమించి మండపాలు ఏర్పాటు చేయరాదు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలిగించరాదు.
4. ప్రభుత్వ/మున్సిపల్ స్థలాల్లో మండపాల ఏర్పాటుకు సంబంధిత అధికారుల అనుమతి, ప్రైవేట్ స్థలాల్లో స్థల యజమాని అనుమతి తప్పనిసరిగా పొందాలి. వివాదాస్పద స్థలాల్లో మండపాలు ఏర్పాటు చేయరాదు.
5. ఉత్సవ కమిటీ పూర్తి వివరాలు, విగ్రహం ఎత్తు, బరువు, ఉత్సవ రోజుల సంఖ్య, నిమజ్జనం తేదీ, సమయం, మార్గం మరియు ఉపయోగించే వాహనం వివరాలను పోలీసులకు సమర్పించాలి.
6. ఉత్సవాలు పూర్తయ్యే వరకు నిర్వాహకులు మండపాల వద్ద 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.
7. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.
8. విద్యుత్ శాఖ మరియు అగ్నిమాపక శాఖ నుండి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలి.
9. అగ్ని ప్రమాదాల నివారణకు మండపాల వద్ద నీరు, ఇసుక తదితర అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు చేయాలి.
10. మండపాలకు విద్యుత్ సరఫరాను విద్యుత్ శాఖ అధికారుల ద్వారా తాత్కాలిక కనెక్షన్ రూపంలో మాత్రమే పొందాలి. అనధికారిక విద్యుత్ కనెక్షన్లు వినియోగించరాదు.
11. మండపాల పటిష్టతను దృష్టిలో ఉంచుకుని, ఒకేసారి అధిక సంఖ్యలో ప్రజలు మండపంపైకి ఎక్కకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి.
12. పూజా సామగ్రి, విద్యుత్ పరికరాలు, స్పీకర్లు మరియు యాంప్లిఫైయర్‌లను ముందుగా తనిఖీ చేసి సురక్షితంగా ఉపయోగించాలి.
13. మండపాల చుట్టుపక్కల వాహనాలను పార్కింగ్ చేయకుండా చూడాలి.
14. అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద/వదిలివేయబడిన వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.
15. విగ్రహ నిమజ్జన ఊరేగింపులో ఐజీలు, లౌడ్‌స్పీకర్ల వినియోగం, గులాల్/రంగుల వినియోగం మరియు మందుగుండు సామగ్రి పేల్చడం నిషేధం.
16. ఇతర మతాలు, వ్యక్తుల మనోభావాలను దెబ్బతీసే నినాదాలు, ప్లకార్డులు లేదా బ్యానర్లు ప్రదర్శించరాదు. మండపాల వద్ద, ఊరేగింపు సమయంలో భక్తి సంబంధిత పాటలు మాత్రమే ప్రసారం చేయాలి.
17. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నివారణ మరియు భద్రత కోసం తగినంత మంది వాలంటీర్లను నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి.
18. విగ్రహ ఊరేగింపులో భారీ వాహనాలను వినియోగించరాదు. లారీలు లేదా ట్రైలర్లపై ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయరాదు.
19. ఉత్సవాల పేరుతో ఎవరైనా బలవంతపు చందాలు వసూలు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి.

బలవంతపు చందాల వసూళ్లకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 112కు సమాచారం అందించాలని పోలీస్ శాఖ కోరుతోంది.
వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులు పై నిబంధనలు మరియు ముందస్తు భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని పోలీస్ శాఖ సూచించింది.
ganeshutsav.netలో తప్పనిసరి నమోదు చేసుకోవడంతో పాటు, పోలీస్ శాఖ మరియు సంబంధిత ప్రభుత్వ శాఖల నుండి అవసరమైన అనుమతులు పొందిన అనంతరం మాత్రమే ఉత్సవాలను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.
నిబంధనలు ఉల్లంఘించినా, అనుమతిలో పేర్కొన్న షరతులను పాటించకపోయినా లేదా ఉత్సవాల సందర్భంగా ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్నా, సంబంధిత అనుమతి దరఖాస్తుదారులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పోలీస్ శాఖ స్పష్టం చేసింది.

# ఆలయ ప్రాంగణంలో చెట్లు తొలగింపుపై భగ్గుమన్న కమిటీ సభ్యులు



**మొగల్తూరు సెప్టెంబర్ 11 జనసముద్రం ప్రతినిధి**

మొగల్తూరు సెప్టెంబర్ నరసాపురం – మొగల్తూరు ప్రధాన పంట కాలువలో తవ్వకం పనుల సందర్భంగా రామన్నలపాలెం పంచాయతీ పులపర్తి వారి తోట లో వెంచేసి యున్న వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలోని కొబ్బరి చెట్లను తొలగించడంపై ఆలయ కమిటీ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధాన పంట కాలువలో మట్టిని తొలగించాల్సి ఉండగా, కాలువలోని మట్టిని తవ్వకుండా ఆలయ ప్రాంగణంలోని కొబ్బరి చెట్లను తొలగించడం ఏమిటని కమిటీ సభ్యులు ప్రశ్నించారు. ఆలయానికి సంబంధించిన ప్రాంగణంలో చెట్ల తొలగింపుపై ముందుగా కమిటీకి సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. కాలువలో మట్టి తొలగింపు పనుల పేరుతో ఆలయ ప్రాంగణంలో చెట్లను తొలగించడం సరికాదని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి జరిగిన పరిణామాలపై పరిశీలన చేయాలని కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఆలయ ప్రాంగణ పరిరక్షణతో పాటు కాలువ తవ్వకం పనులను నిబంధనల ప్రకారం చేపట్టాలని వారు కోరారు. ఈ ప్రధాన పంట కాలువ ఇప్పటివరకు రెండుసార్లు తవ్వారని అయినా సీతారాంపురం వద్ద భూమిని అంటుకుని ఉన్నా తూడు చెత్త అలాగే ఉందని వారు పేర్కొన్నారు. ఈ అవకతవకలపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి. రాయబారాలు లేకుండా నాణ్యత లోపంతో చేస్తున్న ప్రభుత్వ పనుల నిర్వహిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ కరువడంతో ఈ వ్యవహారం రోజురోజుకు ముదురుతుందని వారు తెలిపారు. అధికారులు స్పందించకపోతే ఈ వ్యవహారాన్ని జిల్లా ఆలయ నిర్వాహకులతో చర్చించి తదుపరి కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వీరస్వామి నాయుడు, ఏ కిషోర్, వై బన్ను, పి శ్రీను, వై రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత..

**కుక్కునూరు, 11 సెప్టెంబర్ 2026,**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

మండలంలో గల పెద్ద రావి గూడెం గ్రామానికి చెందిన పల్లెల మరేశ్వరి అనారోగ్యంతో బాధపడుతూ, మెరుగైన వైద్యం కోసం స్థానిక జనసేన నాయకత్వాన్ని సంప్రదించాగా వారి సూచన మేరకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.

దరఖాస్తును పరిశీలించిన ముఖ్యమంత్రి కార్యాలయం ఆమెకు మెరుగైన వైద్య సహాయం



కోసం రూ – 66572 ( అరవై ఆరు వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయలు ) మంజూరు చేసింది. మంజూరైన చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారురాలు కి స్వయంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు.

ఈ సందర్భంగా లబ్ధిదారురాలు స్పందిస్తూ, తనకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ నాయకులు చల్ల కోటి, గాడిద వెంకటేశ్వర్లు,భద్రి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నరు.

# ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఫోటో ఓటర్ల జాబితా ప్రచురణ.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి**
**సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**

మండలంలోని మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఫోటో ఓటర్ల జాబితాలను శుక్రవారం ప్రచురించడం జరిగిందని ఎంపీడీవో ఎండీ ఇమ్రాన్ తెలిపారు. గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ పరిధిలోని 15మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన ఫోటో ఓటర్ల జాబితాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజల పరిశీలనార్థంఅందుబాటులో ఉంచేందుకు ఆ జాబితాలను ప్రదర్శించారు.



అదే విధంగా, ప్రజల సౌకర్యార్థం ఓటర్ల జాబితాలను తమ మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు తహసీల్దార్ కార్యాలయం, మండల పరిధిలోని 22గ్రామ పంచాయతీ కార్యాలయాలలో కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

సంబంధిత ఓటర్లు తమ పేర్లు, ఇతర వివరాలను ఓటర్ల జాబితాలో పరిశీలించుకోవాలని, ఏవైనా అభ్యంతరాలులేదాసవరణలుఅవసరమైతేఎన్నికలనిబంధనలప్రకారంసంబంధితఅధికారులనుసంప్రదించాలన్నారు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల సంఘంమార్గదర్శకాలు మరియు నిబంధనలకుఅనుగుణంగా పారదర్శకంగా నిర్వహించేందుకుప్రజలుసహకరించాలని ఎంపీడీవో ఇమ్రాన్ కోరారు.

# బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి**
**సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**

యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యు ఎఫ్ బి యు) పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన దేశ వ్యాప్త బ్యాంకు ఉద్యోగుల సమ్మె కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ, గుడ్లవల్లేరు మండల పరిధిలోని వివిధ బ్యాంకులకు చెందిన సుమారు వందలాది మంది బ్యాంకు ఉద్యోగులు, అధికారులు మరియు సిబ్బంది పాల్గొని తమ న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేశారు. బ్యాంకు ఉద్యోగులపై రోజురోజుకూ పెరుగుతున్న అధిక పని ఒత్తిడి, సిబ్బంది కొరత, టార్గెట్లు, క్రాస్ సెల్లింగ్, రికవరీ మరియు ఇతర పనిభారం తగ్గించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల పని-వ్యక్తిగత జీవన సమతుల్యత కోసం 5 డేస్ బ్యాంకింగ్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పి




ఎల్ ఐ మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సమ్మెలో కోరారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుడివాడ బ్యాంక్ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు రవికాంత్, కార్యదర్శి అభయ ఆంజనేయ స్వామి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంకోసంఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యాక్టివ్ సభ్యులు మల్లికార్జున్, బ్యాంక్ ఆఫ్ ఇండియా; రత్నాకర్, ఐడీబీఐ బ్యాంక్ మేనేజర్; పి.వి. రావు, ఇండియన్ బ్యాంక్; భాను ప్రసాద్, కేవీబీ, శ్రీనివాస శ్రవణ్, ఏ.వి. రమణ మీనాక్షి పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులకు ఇంటర్నేషనల్ లుక్: పొంగూరు షరిణి

- **కార్పొరేట్‌కి పోటీగా నెల్లూరు సర్కారీ బడులు**
- DSR, RSR **పాఠశాలల పనులను పరిశీలించిన పొంగూరు షరిణి**
- **సెప్టెంబర్ 16న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా పాఠశాలల ప్రారంభం**



**నెల్లూరు, సెప్టెంబర్11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరులో ప్రభుత్వ పాఠశాలలు అంతర్జాతీయ స్థాయి రూపురేఖలను సంతరించుకుంటున్నాయి. ములపేటలోని DSR మరియు స్టోన్ హౌస్ పేటలోని RSR ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారి కుమార్తె పొంగూరు షరిణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గతంలో VR స్కూల్‌ను ఏ విధంగానైతే కార్పొరేట్‌కు పోటీగా అభివృద్ధి చేశారో, తన తండ్రి గారు అప్పగించిన బాధ్యతతో ఈ రెండు పాఠశాలలను కూడా అదే ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్, ఆంబియన్స్ మరియు మోడరన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో తీర్చిదిద్దుతున్నట్లు ఆమె తెలిపారు.ప్రస్తుతం గ్రౌండ్ వర్క్స్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పనులుశరవేగంగాజరుగుతున్నాయన్నారు..నెల్లూరులో చాలా మంది నిరుపేదలు ఉన్నారని, పేద పిల్లల బడుల్లో హాజరు శాతం చాలా తక్కువగా ఉంటుందని స్పష్టం చేసిన షరిణి.. పిల్లలు స్కూల్‌కి రావడానికి ఇష్టపడేలా మంచి అట్మాస్ఫియర్ క్రియేట్ చేయడమే తమ ప్రధాన సంకల్పమని వెల్లడించారు. ఈ రెండు పాఠశాలల్లో ఆకౌస్టిక్ ప్యానెల్స్ ఉన్న హైటెక్ తరగతి గదులతో పాటు కంప్యూటర్ ల్యాబ్, రోబోటిక్స్ ల్యాబ్, కొత్త కాన్సెప్ట్‌తో ఆస్ట్రానమీ ల్యాబ్, అలాగే ఆర్ట్ రూమ్, మ్యూజిక్ రూమ్ మరియు యాక్టివిటీ రూమ్‌లను అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు.

పిల్లలు బాగా చదువుకుంటే నెల్లూరుతో పాటు మన భారతదేశం కూడా అభివృద్ధి చెందుతుందనే గొప్ప లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఒక్కో పాఠశాలలో 1,000 మంది విద్యార్థుల సామర్థ్యంతో రీ-డిజైన్ చేస్తున్న ఈ రెండు స్కూళ్లను సెప్టెంబర్ 16వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా పునఃప్రారంభించనున్నట్లు షరిణి వెల్లడించారు.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు
మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 11:**

ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఎత్తిపోతల జలపాతం కి ఏపీ టూరిజం, రెయిన్ బో ఎంటర్టైన్మెంట్స్ సంస్థ ద్వారా పర్యాటకులకు జిప్ రైడ్, జిప్ సైకిల్ తీసుకొచ్చినందుకు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో టూరిజం మరింత అభివృద్ధి చెందుతుందని శివారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# నారాయణ స్కూల్ నందు ఘనంగా జరిగిన ముందస్తు వినాయక చవితి, గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు






**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 11.**

మాచర్ల పట్టణంలోని నారాయణ స్కూల్ నందు శుక్రవారం రోజు వినాయక చవితి మరియు గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ.. నేటి సమాజంలో చాలా మంది చిన్నారులకు గ్రాండ్ పేరెంట్స్ యెక్క ప్రాముఖ్యత తెలియదు అని, ఉద్యోగాల వేటలో చాలా మంది వారివారి కుటుంబాలకు దూరంగా ఉండటం వలన చిన్నారులకు మంచి చెడుల గురించి వివరణ ఇచ్చే వారు దూరం అవుతున్నారు అని తెలిపారు. అదేవిధంగా కొంత మంది గ్రాండ్ పేరెంట్స్ వారి కుటుంబానికి దూరంగా ఉండటం వలన చిన్నారులకు నైతిక విలువలు, కథలు, విలువలతో కూడిన మంచిచెడులు గురించి వివరణ ఇచ్చే వారి అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు.అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం వినాయకుని వేషధారణలో పాఠశాల చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి ఏజీయం జానకి రామిరెడ్డి ఇన్చార్జి లు భద్రారెడ్డి, గౌస్య, రిహాని స్కూల్ ఇన్చార్జి లు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, చంద్రిక, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవి నాయక్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రయ్య పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సంసిద్ధం కండి యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

అక్టోబర్ లో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల నేపద్యంలో పందిల్లపల్లి మరియు కుర్నూతల గ్రామం కి సంబంధించి టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలతో లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సంసిద్ధం కావాలని లక్కిరెడ్డి పల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పిలుపునిచ్చారు.

ఈ సన్నాహక సమావేశంలో మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, మరియు సంక్షేమ పథకాలను, ప్రజలకు తెలియజేయాలని, ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించాడుఅదేవిధంగా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎంతోమంది పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి, పేద ప్రజలను ఆదుకోవడం జరుగుతోందని ఎన్నో పల్లెల్లో ఇప్పటికే తాగునీటి బోర్లు వేసి ప్రజలకు నీరు అందించామని ఆయన తెలియజేశాడు

ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో మన మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించిన అభ్యర్థి గెలుపు కోసం కలసికట్టుగా పనిచేసి వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, మంత్రి మండిపల్లె రాంప్రసాద్ కి కానుకగా ఇవ్వాలని మదన్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి మరియు కుర్నూతల గ్రామం టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొనడం జరిగింది

# ఓటర్ల జాబితా పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో రెడ్డేయ్యలి

**లక్కిరెడ్డిపల్లి : జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ జడ్పీటీసీ ఓటర్ల జాబితా ప్రచురించినట్లు ఎంపీడీఓ రెడ్డయ్య తెలిపారు.



స్థానిక మండలంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. నాయకులు అడిగిన పలు ప్రశ్నలకు స్థానిక సంస్థల ఎన్నికలపై పలు అనుమానాలు నివృత్తి చేశారు. ఏప్రిల్ 2026 నాటికి తయారైన గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ఆధారంగా ఎంపీటీసీ జడ్పీటీసీ ఓటర్ల జాబితా తయారు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. సమావేశంలో టిడిపి, వైఎస్ఆర్, జనసేనా, బిజెపి, సీపీఐ , సిపిఎం నాయకులు ఈ ఓ ఆర్ డి రజనీష్ రెడ్డి సెక్రిటరీలు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న స్వర్ణమయ గోపురానికి విరాళం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**సెప్టెంబర్ 11 ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విమాన గోపుర స్వర్ణమయ పథకానికి శుక్రవారం విజయవాడ వాస్తవ్యులు కటారి పులి రాజు కుటుంబ సభ్యులు రూ. 1,00,000 విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానంఏఈవో నటరాజరావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

## కొండలమ్మ భక్తులకు అన్నప్రసాద వితరణ.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**

మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసిన శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుచున్న అన్న ప్రసాద వితరణ భక్తులకు శుక్రవారం నిర్వహించారు.

ఈ అన్నప్రసాద వితరణకు సహకరించిన దాత పసుబొట్లపాలెం వాస్తవ్యులు కాటూరి గంటయ్య ఆర్థిక సాయంతో చేపట్టారు.

అన్న ప్రసాద వితరణకు సహకరించిన దాతను ఈవో ఆకుల కొండలరావు శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారు లడ్డూ ప్రసాదములు అందజేశారు. దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ధర్మకర్తల మండలి సభ్యులు వడ్లమూడి రవీంద్ర బాబు , కల్లేపల్లి సుగుణశేఖర్ పాల్గొన్నారు.

## డ్రెయిన్ కు రైతుల అడ్డుగట్ట..

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**



మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో వరిచేలు సాగునీరు అందక చనిపోతున్నాయి. ఈ తరుణంలో సాగు చేసిన వరిని బతికించుకోవాలని రైతులు గ్రామంలోని దివాన్ సాహెబ్ కోడు డ్రెయిన్ కు రైతులు అడ్డుకట్ట వేశారు. గ్రామములోనే పల్లపు చేలుగా పిలవబడే చెడువ దొడ్డి, బందదొడ్డి, పూర్తిగా నీరు లేక ఎండిపోతున్న సందర్భంలో గత్యంతరం లేని పరిస్థితిలో సాగునీరు పంట కాలువ ద్వారా రాక మురుగు కాలవకు అడ్డుకట్ట వేసిన రైతులు అమ్మ పొలాలకు మురుగునీటినే సాగునీటిగా మళ్లించుకున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**జన సముద్రం న్యూస్ అమ్మడు 11 సెప్టెంబర్ 2026**

ఆమదగూరు మండలంలో ఎమ్మార్సీలో ఉత్తమ ఉపాధ్యాయులకు గణ సన్మాన కార్యక్రమంలోఅవార్డు పొందిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ఎంపీడీవోగారు చీఫ్ గెస్ట్ గా హాజరైనారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు మండలం నుంచి ఎంపిక అయిన జడ్పీహెచ్ స్కూల్ జెకె పల్లినందు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడి గా పని చేస్తున్న జి.జగదీష్ కుమార్, జడ్పీహెచ్ స్కూల్ తుమ్మల నందు ఎస్ జి టిగా పని చేస్తున్న ఎంప్రసన్న లక్ష్మి, మరియూ ఎంపీపీ ఎస్ లోకోజీపల్లి నందు ఎస్ జి టిగా పని చేస్తున్న పి.శివశంకర్ లను సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమమునకు మండలం లోని ఉపాధ్యాయులంతా హాజరై అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేసారు.

## శ్రీ వేంకటేశ్వరుని భక్తులకు ఏర్పాట్లు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**



మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం విస్తతంగా ఏర్పాట్లు చేశారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిసేకాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మంచినీటితో పాటు అన్నసమారాధన ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.

## పోషకాహారంతో ఆరోగ్యాభివృద్ధి.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**

గుడివాడ ప్రాజెక్టులోని గుడ్లవల్లేరు మండలం కవుతరం సెక్టారు పరిధిలోని వడ్లమన్నాడు – 1, 2 సెంటర్లలో పౌష్టికాహారంతో ఆరోగ్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్ అబ్దుల్ నసీరున్నిసా

ఈ సమావేశంలో అవగాహన పరిచారు. వడ్లమన్నాడు ఏఎన్ఎం బసవరాణి, సచివాలయ ఎమ్ ఎస్ కే రాజ్యలక్ష్మి తల్లులకు పోషకాహారం గురించి అవగాహన పరిచారు. 7వ నెల బిడ్డకం ఆహారం ఏ విధంగా తయారు చేసుకోవాలనే విషయాల్ని టి.విలో య్యూట్యూబ్ ద్వారా అవగాహన పరిచారు. బిడ్డ యొక్క ఆహారం పోపదార్థాలతో ఎలా చేయాలనేది డిమానిస్ట్రేషను చేసి వివరంగా చూపించి చెప్పారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పరిశీలనార్థం అందుబాటులోకి ఓటర్ల జాబితా

**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 11/ జనసముద్రం న్యూస్ :**



మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫోటో ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీవో ఎం. భారతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు మండలంలోని 20 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఈ జాబితాలను ప్రజల పరిశీలనార్థం ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి. రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరగాలి : మండల విద్యాశాఖాధికారిణి 2 ఉషారాణి




**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 11/ జనసముద్రం న్యూస్ :**

విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు నిత్య జీవిత పరిశీలనల ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి–2 సామవేదం ఉషారాణి తెలిపారు. స్థానిక పి.ఎమ్.శ్రీ జెడ్పీహెచ్ఎస్ రఘుదేవపురం పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'చెకుముకి - 2026' మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఛైర్మన్ ఎమ్. శ్యామలాదేవి మాట్లాడుతూ నేర్చుకున్న సైన్స్ విషయాలను ఇతరులతో చర్చించడం వల్ల విజ్ఞానం విస్తరిస్తుందన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం జెడ్పీహెచ్ఎస్ వెదుళ్ళపల్లి, ద్వితీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ రఘుదేవపురం,తృతీయ స్థానం జెడ్పీహెచ్ఎస్ ప్రభాకర్ నగర్, కన్సోలేషన్ బహుమతి జెడ్పీహెచ్ఎస్ చినకొండేపూడి నిలిచినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆర్. పాపారావు, కో–కన్వీనర్లు పి. సత్తిబాబు, జి. శేఖర్, జె.ఎస్. మోహన్ రావులతో పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నాలుగు గంటలు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**

మండలంలోని గ్రామాల్లో శనివారం నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది.

ఈ విషయాన్ని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి.శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా గా అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలం కౌతవరం సబ్ స్టేషన్ మరమ్మత్తుల పనుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గుడ్లవల్లేరు, కౌతవరం, అంగలూరు, భీమునిగుంట, చంద్రాల,



చిన్నగొన్నూరు, చిత్రం, దేశాయిపేట, డోకిపర్రు, గాదేపూడి, జేమ్స్ పేట, కట్టవాని చెరువు, కూచికాయలపూడి, కూరాడ, లంకాదొడ్డి, మామిడికోళ్ల, మందవాని పాలెం, పద్మాలపాలెం, పశుభొట్ల పాలెం, పెదపాలెం, పెంజెంద్ర, పెసరమిల్లి, పోలిమెట్ల, పురిటిపాడు, రెడ్డిపాలెం, శేరీ దగ్గుమిల్లి, శేరీ కల్వపూడి, సింగలూరు, సుబ్బిచెరువు, తాడిచర్ల, ఉలవలపూడి, వడ్లమన్నాడు, వేమవరం, వేమవరప్పాలెం,విన్నకోట,చింతలగుంట,వెంతురుమిల్లి వంటి అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని చెప్పారు.

కావునగృహ/వాణిజ్య/అక్వా/వినియోగదారులుగమనించి సహకరించ వలసిందిగా ఈఈ శ్రీనివాసరావు కోరారు.

## నిరుద్యోగ మహిళలకు మెయిల్ క్రిష్ణారెడ్డి కుట్టు మిషన్ల పంపిణీ







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.11.**

మండలంలోని నిరుద్యోగ మహిళలకు 45 రోజుల కుట్టు శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లతో పాటు కుట్టు మిషన్లను శుక్రవారం మెయిల్ ప్రతినిధులు కే బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదగా పంపిణీ చేశారు. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో – పి4 ప్రాజెక్టు కింద డోకిపర్రులోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో 45రోజుల కుట్టు శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. శిక్షణ అనంతరం మహిళలు స్వయం ఉపాధి పొందుతూ తమ కుటుంబ ఆదాయాన్ని పెంచుకునేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరినాథ్ పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, గుడ్లవల్లేరు మండల టీడీపీ అధ్యక్షులు వెంకట్రావు, గుడ్లవల్లేరు నెహ్రూ పశువుల సంత కమిటీ ఛైర్మన్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, మచిలీపట్నం చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఉమాదేవి, గ్రామ టీడీపీ నాయకులు శివప్రసాద్, మెయిల్ స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ జిలానీ, గుడ్లవల్లేరు పి4 ప్రాజెక్ట్ మేనేజర్ చింతయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మహిళలకు ఎన్నెన్నో సదవకాశాలు...**

డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరినాథ్ మాట్లాడుతూ మహిళలు తమకు లభించిన ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. కుట్టు పనితో పాటు భవిష్యత్తులో ఎంబ్రాయిడరీ, బోటిక్ వంటి అదనపు ఉపాధి కార్యక్రమాలను ప్రారంభించాలనుకునే మహిళలకు అవసరమైన ఆర్థిక మరియు ఇతర సహాయాన్ని డి ఆర్ డి ఏ ద్వారా అందించేందుకు సాధ్యమైన సహకారం అందిస్తామని తెలిపారు. మహిళలు కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని కుటుంబ ఆదాయాన్నిపెంచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మెయిల్ ప్రతినిధి బాపిరెడ్డి మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను మరింతగా పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వ పథకాలతో లబ్ధిదారులను అనుసంధానం చేసి, వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా సంబంధిత సిబ్బంది సహకరించాలని సూచించారు. మహిళలకు ఉపాధి కల్పించే దిశగా మెయిల్ చర్యలు ఉంటాయని చెప్పారు. శిక్షణ పొందిన మహిళలను కేవలం శిక్షణతో పరిమితం చేయకుండా, వారిని ఒక వర్క్ గ్రూప్‌గా ఏర్పాటు చేసి, సమిష్టిగా జాబ్ వర్క్ పొందే విధంగా ఒక సహకార సంఘం (కో–ఆపరేటివ్ సొసైటీ) ఏర్పాటు చేసే అవకాశాన్ని మెయిల్ పరిశీలిస్తోందని పేర్కొన్నారు.

టెక్స్‌టైల్ సంస్థలతో సంప్రదింపులు జరిపి, ఈ మహిళలకు అవసరమైన జాబ్ వర్క్ మరియు ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా మెయిల్ తనవంతు ప్రయత్నం చేయనుందని తెలిపారు. దీనివల్ల వ్యక్తిగతంగా స్వయం ఉపాధి పొందడంతో పాటు, సమిష్టిగా పని చేసి మరింత స్థిరమైన ఆదాయాన్ని పొందే అవకాశం మహిళలకు కలుగుతుందన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు మెయిల్ ప్రతినిధులు మహిళలకు పలు సూచనలు చేస్తూ, అందుబాటులో ఉన్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రోత్సహించారు.

కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి తోడ్పాటు కుట్టు శిక్షణతో పాటు కుట్టు మిషన్లు అందించడం ద్వారా మహిళలు స్థానికంగా కుట్టు పనులు చేపట్టి కుటుంబానికి అదనపు ఆదాయం సమకూర్చుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ మహిళలకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, జాబ్ వర్క్ మరియు మార్కెట్ అనుసంధానం కల్పించడం ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని బాపిరెడ్డి చెప్పారు.

## ప్రజా సమస్యలను జల్లెడ పడుతున్న నరసాపురం ఎమ్మెల్యే

- **ప్రజలతో ముఖాముఖి**
- **అధికారులను పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే నాయకర్**
- **నరసాపురం నియోజకవర్గంలో పర్యటనలు వేగవంతం**
- **ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు**

**నరసాపురం సెప్టెంబర్ 11**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**





ట్రెండ్‌ను ఫాలో అవ్వడం కాదు.. సరికొత్త ట్రెండ్‌ను సెట్ చేయాలనే దిశగా నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అడుగులు వేస్తున్నారనే అభిప్రాయాలునియోజకవర్గంలోవ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని త్వరతగతిన పరిష్కరించాలని ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, స్థానికంగా నెలకొన్న సమస్యలను పర్యాటణల్లోనే నేరుగా అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నారు. దీంతో సంబంధిత శాఖల అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు వంటి అంశాలపై ప్రజల నుంచి వచ్చే వినతులకు ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే పర్యటనలు కొనసాగుతున్నాయి. గతంలో కార్యాలయాలకే పరిమితమైన సమస్యలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో చర్చకు వస్తుండటంతో అధికారులు కూడా వేగంగా స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్న చర్చ సాగుతోంది. ప్రజల్లోకి వెళ్లడం. సమస్యలను తెలుసుకోవడం. అధికారులను కదిలించడం. పరిష్కారానికి ప్రయత్నించడం ఇదే తన పనితీరుగా ఎమ్మెల్యే నాయకర్ ముందుకు సాగుతున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన తర్వాత ఎమ్మెల్యే నాయకర్ స్పీడ్ పెరిగిందని నియోజకవర్గ ప్రజల్లో చర్చ నడుస్తుంది. నియోజకవర్గంలో పర్యటనల వేగం మరింత పెంచడంతో రాబోయే రోజుల్లో అభివృద్ధి పనులపై ఆయన దృష్టి ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.



# అర్హత గల ప్రతి ఒక్క దళితునికి పెన్షన్ ఇవ్వాలి : ఎమ్మార్పిస్

**జనసముద్రం న్యూస్ 11 /9/2026**

ఆమడగూరు మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనమల గంగలప్ప ఆధ్వర్యంలో మండల కమిటీ మండలంలో ఉన్నటువంటి అర్హత గల ప్రతి ఒక్క దళితునికి చర్మ కారులు మరియు డప్పు కళాకారులకు ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని ఎంపీడీవో మరియు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యనమల. గంగలోపు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెన్షన్లు దరఖాస్తు చేయడానికి అవకాశం కల్పించిందని అందులో భాగంగా దళితులకు డప్పు కొట్టేవారికి మరియు చర్మకారులకు ఎటువంటి వృత్తి ఆధారిత,శాఖపరమైన ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా స్వీయ ధ్రువీకరణ పత్రం తీసుకొని నూతన పెన్షన్ మంజూరు చేయాలని చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ 199ఎస్ డబ్ల్యూ 30.06.2018,జీవో నెంబర్ 191 ఎస్ డబ్ల్యూ 12.11.2018 మరియు మెమో నెంబర్ 3407491/ఆర్డి.ఎల్/ఏ1/2026,తేది06.09.2026 గా జీవో విడుదల చేశారని కావున మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామ సచివాలయ సిబ్బంది దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే దళితులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వీయ ధృవీకరణ పత్రం తీసుకొని నూతన పెన్షన్ కు దరఖాస్తు చేయాలని అందుకు తగిన అవగాహన మీరు కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తాసిల్దారు ఎంపీడీవో ఈ విషయంపై స్పందిస్తూ సంబంధించిన సచివాలయాలకు ఈ విషయాన్ని చేరవేసి పెన్షన్లకు ఎస్సీ దళిత కుటుంబాలకు చెందిన పేద రైతులకు సకాలంలో పెన్షన్లు ప్రభుత్వం అందిస్తే యధావిధిగా ప్రభుత్వాలకు ఎటువంటి అప్పటి నిందలు అపోహాలు ఉండవు కావున ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికి మంచి గుర్తింపు తేవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో తాసిల్దారు అడ్మిన్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు యనమల.గంగులప్ప, ఉపాధ్యక్షులు ఎస్ పి నరసింహులు, పేట సురేష్ ఎవరో సలహాదారు రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి దొడ్డప్ప ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి దండు ఉత్తప్ప కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు

# మాచర్ల లో జరిగిన వైసీపీ పార్టీ విస్తృతస్థాయి సమావేశం, ఐడి కార్డులు పంపిణీ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,మాచర్ల,సెప్టెంబర్ 11;** మాచర్ల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం మరియు పార్టీ ఐడి కార్డులు పంపిణీ కార్యక్రమం మాచర్ల పట్టణంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో పూనురి గౌతమ్ రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ సమయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ శ్యామల, రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి, ఎస్ఈసి సభ్యులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, నాగార్జున యాదవ్,





వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర కార్యదర్శి, పెదకూరపాడు నియోజకవర్గం పరిశీలకులు యెనుముల మురళీధర్ రెడ్డి, మాచర్ల నియోజకవర్గం పరిశీలకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అలాగే నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా పాల్గొన్నారు.

# ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లో నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు రాష్ట్రంలో ప్రథమ స్థానం

- **సగటున 5 గంటల 29 నిమిషాల్లోనే ఫైళ్ల పరిష్కారం 100 శాతం డిస్పోజల్**
- **రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్లో**
- **జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
- **కలెక్టర్ వినూత్నంగా చేపట్టిన పల్లె వీక్షణ"కు సీఎం ప్రశంసలు**



**నెల్లూరు, సెప్టెంబర్ 11, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పరిపాలనలో వేగం, పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ ఈ-ఫైళ్లను సత్వరమే పరిష్కరించడంలో నెల్లూరు జిల్లా అగ్రస్థానంలో నిలిచింది.

అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెండో రోజు శుక్రవారం గత మూడు నెలల ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌పై సమీక్షించగా, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రథమ స్థానంలో నిలినట్లు సీఎం ప్రకటించారు.

2026 జూన్ 1 నుంచి సెప్టెంబర్ 10 వరకు నెల్లూరు జిల్లా కలెక్టర్ మొత్తం 1,492 ఫైళ్లను పరిష్కరించి 100 శాతం డిస్పోజల్ రేటును సాధించారు.

ఒక్క ఫైలు కూడా పెండింగ్‌లో లేకపోవడం విశేషం. అంతేకాకుండా, ప్రతి ఫైల్‌ను పరిష్కరించేందుకు పట్టిన సగటు సమయం కేవలం 5 గంటల 29 నిమిషాలు, 22 సెకన్లు మాత్రమే కావడం ద్వారా వేగవంతమైన, సమర్థవంతమైన పరిపాలనను చాటింది.

ఈ సందర్భంగా ఈ-ఫైళ్లను వేగంగా పరిష్కరిస్తూ పరిపాలనా సామర్థ్యాన్ని చాటిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజలకు సంబంధించిన అంశాలు, ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాల్లో ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర నిర్ణయాలు తీసుకోవడం ద్వారా పరిపాలనను మరింత వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి ప్రశంసలు వ్యక్తం చేశారు.

'కలెక్టర్ వినూత్నంగా చేపట్టిన "పల్లె వీక్షణ"కు సీఎం ప్రశంసలు

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వినూత్నంగా చేపట్టిన 'పల్లె వీక్షణ' కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా పల్లె వీక్షణ కార్యక్రమం ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేస్తోందని ప్రశంసించారు.

ఇటీవల పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌లోనూ నెల్లూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవగా, తాజాగా ఈ-ఫైళ్ల క్లియరెన్స్‌లోనూ ప్రథమ స్థానం సాధించడం జిల్లా కలెక్టర్ పనితీరుకు మరో నిదర్శనంగా నిలిచింది.

ముఖ్యమంత్రి అందించిన ప్రశంసలు, ప్రోత్సాహంతో ఇదే స్ఫూర్తితో మరింత వేగంగా, సమర్థవంతంగా ప్రజలకు సేవలందిస్తూ, జిల్లాను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# వినాయక చవితి పై సమీక్ష సమావేశం





**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 11/ జనసముద్రం న్యూస్ :**

వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాల నిర్వాహకుల వివరాలను నిర్ణీత ప్రోఫార్మాలో నమోదు చేయాలని, నిమజ్జనానికి సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎంపీడీవో ఎం. భారతి, డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి. రెడ్డి, ఎస్ఐ శ్రీను నాయక్, ఏవో సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి ఒక్క దళితునికి పెన్షన్ ఇవ్వాలి : ఎమ్మార్పిస్

**జనసముద్రం న్యూస్ 11 /9/2026**


ఆమడగూరు మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనమల గంగలప్ప ఆధ్వర్యంలో మండల కమిటీ మండలంలో ఉన్నటువంటి అర్హత గల ప్రతి ఒక్క దళితునికి చర్మ కారులు మరియు డప్పు కళాకారులకు ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని ఎంపీడీవో మరియు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యనమల. గంగలోపు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెన్షన్లు దరఖాస్తు చేయడానికి అవకాశం కల్పించిందని అందులో భాగంగా దళితులకు డప్పు కొట్టేవారికి మరియు చర్మకారులకు ఎటువంటి వృత్తి ఆధారిత,శాఖపరమైన ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా స్వీయ ధ్రువీకరణ పత్రం తీసుకొని నూతన పెన్షన్ మంజూరు చేయాలని చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ 199ఎస్ డబ్ల్యూ 30.06.2018,జీవో నెంబర్ 191 ఎస్ డబ్ల్యూ 12.11.2018మరియుమెమో నెంబర్ 3407491/ఆర్డి. ఎల్/ఏ1/2026,తేది 06.09.2026 గా జీవో విడుదల చేశారని కావున మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామ సచివాలయ సిబ్బంది దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే దళితులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్వీయ దృవీకరణ పత్రం తీసుకొని నూతన పెన్షన్ కు దరఖాస్తు చేయాలని అందుకు తగిన అవగాహన మీరు కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తాసిల్దారు ఎంపీడీవో ఈ విషయంపై స్పందిస్తూ సంబంధించిన సచివాలయాలకు ఈ విషయాన్ని చేరవేసి పెన్షన్లకు ఎస్సీ దళిత కుటుంబాలకు చెందిన పేద రైతులకు సకాలంలో పెన్షన్లు ప్రభుత్వం అందిస్తే యధావిధిగా ప్రభుత్వాలకు ఎటువంటి అప్పటి నిందలు అపోహాలు ఉండవు కావున ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికి మంచి గుర్తింపు తేవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో తాసిల్దారు అడ్మిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు యనమల.గంగులప్ప, ఉపాధ్యక్షులు ఎస్ పి నరసింహులు, పేట సురేష్ ఎవరో సలహాదారు రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి దొడ్డప్ప ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి దండు ఉత్తప్ప కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు

# వినాయక మండపాలకు 11 రోజుల పాటు ప్రభుత్వ ఉచిత విద్యుత్ సరఫరా

- **ఏఈలు మండపాలను తనిఖీ చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి**
- **ప్రమాదరహితంగా వినాయక చవితిని ఆహ్లాదకరంగా జరుపుకోవాలి**

**నెల్లూరు, సెప్టెంబర్ 11, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

చాలా సంవత్సరాలు వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ నెల్లూరు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి. సుధాకర్ తెలిపారు. సెప్టెంబర్ 14 నుంచి 25వ తేదీ వరకు 11 రోజుల పాటు గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి, నిబంధనల ప్రకారం విద్యుత్ కనెక్షన్ పొందాలని ఆయన సూచించారు.



అసిస్టెంట్ ఇంజనీర్లు మండపాలను తనిఖీ చేయాలి

జిల్లాలోని సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు తమ పరిధిలోని అన్ని గణేష్ మండపాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈ తెలిపారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram